VISALAANDHRA VIJAYAWADA Phone No. 876

! పేజీలు 6 సంపూర్ణము అర్థము నెం.A 193

విశాలాంధ్ర

నంపుటి 7 • విజయవాడ సోమవారం జ్యేష్ఠం 5-1880 [మే 26-1958] • సంచిక 65

Bis Auto Pen
ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3 New Delhi-1.

ఫ్రెంచి సంక్షోభంపై "పారిస్ ప్రెస్" పత్రిక వ్యాఖ్య

పారిస్, మే 25

ఫ్రాన్సులో ఈనాటి రాజకీయ పరిస్థితిని వ్యంగ్యోక్తిలో "పారిస్ ప్రెస్" ఇలా చిత్రించింది:

"ఫ్రెంచి జాతీయ శాసనసభ ఫ్లిమ్లిన్‌ను నమ్ముతున్నది; ఆయన జనరల్ సలాన్‌ను నమ్ముతున్నాడు; సలాన్ జనరల్ డిగాలీని నమ్ముతున్నాడు. డిగాలీమాత్రం జాతీయ శాసనసభను నమ్మటం లేదు గాని, తనను జాతీయ శాసనసభ నమ్మాలని కోరుతున్నాడు — ఇదీ ఫ్రాన్సులోని నేటి పరిస్థితి."

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై 3 వారాల్లో అగ్రరాజ్యాల చర్చలు

సాంకేతిక నిపుణుల సమావేశం జెనీవాలో జరగాలని క్రుశ్చేవ్‌కి ఐక్ ప్రతిపాదన

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంబంధించిన అజమాయిషీ విషయమై అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, సోవియట్ సాంకేతిక నిపుణులు మూడువారాల్లోగా జెనీవాలో చర్చలు ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు సోవియట్ ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

ఈ సాంకేతిక సమాలోచనలకు యుయితే అంత త్వరలో సమర్పించాలనే లక్ష్యంతో వారు పని చేయాలని కూడా ప్రతిపాదించారు.

ఈ సమాలోచనలు ఎలా సాగుతున్నదీ ఐరాస ప్రధాన కార్యదర్శి ద్వారా ఐరాసకూ, ప్రత్యేకంగా ఈ సమస్యకు సంబంధించిన ఐరాస ఉపసంఘాలకూ తెలియపరుస్తూ ఉండాలనికూడా ఐసెన్‌హోవర్ సూచించారు.

సాంకేతిక నిపుణుల సమాలోచనల్లో ఇతర దేశాలు కూడా పాల్గొనేందుకు ఐసెన్‌హోవర్ తన ప్రతిపాదనలో అవకాశం ఉంచారు.

అధ్యక్ష కార్యాలయ సమాచార శాఖ కార్యదర్శి జేమ్స్ హాగర్టీ ఈ విషయమై పత్రికా విలేఖరులకు వివరిస్తూ, "ఈ సమాలోచనల్లో బహుశా జపాన్ నిపుణులుగాని, లేదా కెనడా నిపుణులుగానిపాల్గొనవచ్చును. ఆ విషయం తరువాత నిర్ణయిస్తారు"నని అన్నారు.

తూర్పు యూరోప్ సోషలిస్టు దేశాలుకూడా పాల్గొనే అవకాశం ఉందా అని విలేఖరులు అడిగారు.

"అది వాళ్లు నిర్ణయించుకోవలసిన విషయం అని అనుకుంటాన"ని హాగర్టీ జవాబు చెప్పారు.

ఈ సాంకేతిక సమాలోచనల్లో పాల్గొనవలసిన నిపుణులను వారివారి ప్రత్యేక సమర్థతనుబట్టే ఎంచుకోవాలనీ, "అలా జరిగినప్పుడే రాజకీయ నిర్ణయాలకు బదులు, శాస్త్రీయ నిర్ణయాలను సాధించుకోగలమ"నీ ఐసెన్‌హోవర్ తన లేఖలో తెలిపారు.

సమాలోచనలు ప్రారంభమైన తరువాత ముప్పైరోజుల్లో, అవి ఎలా సాగుతున్నదీ తెలుపుతూ ఒక ప్రాథమిక నివేదికను నిపుణులు సమర్పించాలని ఆయన సూచించారు. పూర్తి నివేదికను అరవైరోజుల్లోగా, లేదా ఆపిమ్మట ఎంతత్వరలో సాధ్యమయితే అంతత్వరలో సమర్పించాలని ఆయన సూచించారు.

ఆ కూడికలకు కేటాయించిన నాలుగు లక్షల డాలర్లు ఫ్రెంచి పైనికులకు వీరు సహాయం చేస్తారట మరొక రెండు వేల మంది పైనికులలో ఇంకొక నాలుగు వేలమంది ఫ్రెంచి పైనికులకు నాయకులు ఫ్రెంచి ప్రభుత్వంపై ఫాసిస్టు తిరుగుబాటు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ వేళ వచ్చిన ఫ్రెంచి పైనికులకు స్వాగతం. ఇచ్చేందుకు పోస్టరులో ప్రోయిన గుంపులు ఫ్రెంచిప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

కొత్తగా వచ్చిన పైనికుల్లో కొందరు "ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబాను ఉరితీయండి"అని నినాదం ఇచ్చారు.

పోస్టరులోని గుంపులు ఆ నినాదాన్ని అందుకొని "ఫ్లిమ్లిన్ (ఫ్రెంచి ప్రధాని)ని కూడా ఉరితీయండి" అనే నినాదాన్ని జతపరిచారు.

బీరుట్‌పై ముట్టడికి వలంటీర్ల సమీకరణ

పశ్చిమాసియా వార్తాసంస్థ కథనం

కైరో, మార్చి 24

దక్షిణ లెబనాన్ ప్రజలు వచ్చే 48 గంటలలోను బీరుట్ నగరాన్ని ముట్టడించబోతున్నారని పశ్చిమాసియా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

దక్షిణ లెబనాన్ ప్రజానాయకుడు అహ్మద్ ఎల్ అస్సాద్ ఇప్పటికే 10 వేలమంది వాలంటీర్లను సమీకరించి, వారందరికీ ఆయుధాలను సమకూర్చి, కీలక ప్రాంతాలలో వుంచాడనీ, మరో 80 వేలమంది వాలంటీర్లను సమీకరించేందుకు ప్రస్తుతం గ్రామాలలో పర్యటిస్తున్నాడనీ ఆ వార్తాసంస్థ తెల్పుతోంది.

ఈ నలభైవేలమంది వాలంటీర్లలోను ఆయన వచ్చే 48 గంటలలో లెబనాన్ రాజధానీ నగరమైన బీరుట్‌పై దండయాత్ర సాగిస్తాడని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

లెబనాన్ సర్వసేనానిలో అధ్యక్షుడు కామిలీచామూన్ చర్చలు

లెబనాన్‌లోని పరిస్థితులపై అధ్యక్షుడు కామిలీచామూన్ నేడు సర్వసేనాని జనరల్ ఫౌద్ చేహాబ్‌తో అతిముఖ్యమైన చర్చలు జరిపారు.

బహుశా చామూన్ ప్రభుత్వం వైస్యానికి విశేషాధికారాలు యిచ్చే అవకాశం గలదని బీరుట్ రాజకీయ వర్గాలవారు తలపోస్తున్నారు.

లెబనాన్‌కు బ్రిటిష్ ఆయుధాలు

సైప్రస్ దీవినుంచి బ్రిటిష్ సైనిక విమానం ఒకటి ఆయుధాలను తూర్పు లెబనాన్‌లోని రాయల్ సైనిక విమానాశ్రయానికి చేర్చింది.

ఈ విమానంలో బ్రిటిషు సైనికులుకూడా దిగారని పుకార్లు బయలుదేరినవి కాని, ఆ పుకార్లను అధికారులు ఖండించారు.

సైప్రస్ దీవినుంచి అంతకుముందు అందిన సమాచారాన్నిబట్టి, లెబనాన్‌కు తరలిపోవటానికి బ్రిటిషు గాలిరుమ్ముట సేవలు సర్వసిద్ధంగా వున్నవని తెలిసింది.

దేవీకుటం విజయ కారణాలు

శ్రీరామమూర్తి వివరణ

పాలఘాట్, మే 24

మొన్న దేవీకుళం ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి సాధించిన విజయం సంపూర్ణ విజయమని ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి నిన్ననిక్కడ పత్రికలవారితో చెప్పారు.

బూత్‌లవారీగా వోట్లనుపరిశీలించి చూసినట్లయితే కార్మిక కర్షక జనం వోట్లలో ఎక్కువవాటా కమ్యూనిస్టు అభ్యర్థికి వచ్చాయి. కాంగ్రెసువారు వివిధ సంస్థల మీద ఆధార పడ్డారేకాని కార్మికులూ కర్షకుల మనోభావాలను తెలుసుకొనలేకపోయారు. అందుకనే ఫలితం చూసి వారు దిగ్భ్రాంతు లయ్యారు. గత సంవత్సరంగా కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరించిన విధానాల ప్రత్యక్ష ఫలితమే ఈ విజయం. ప్రభుత్వం పోలీసు ప్రవర్తనలలో తీసుకొన్నవి మార్పు, భూసంస్కరణలు, తదితర ప్రజాహిత కార్యక్రమాలు ఈ ఎన్నికలలో విజయం లభించిందని నొప్పరచ్చును అని శ్రీ రామమూర్తి అన్నారు.

నెహ్రూ లేఖలు

మనాలి, మే 24

ప్రధాని నెహ్రూ కులూలోయలో విశ్రాంతి తీసుకొంటూ తమకు వచ్చిన పాతలేఖ లన్నింటినీ ఒక సంపుటంగా ప్రచురించడంకోసం వాటిని సరిచూస్తున్నారు. ఇలాంటి లేఖలు సుమారు నాలుగు వందలున్నాయి. ఇందులో రెండు లేఖలు జార్జి బెర్నార్డ్ షా వద్దనుంచి వచ్చినవి ఉన్నాయి.

యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో జన్మదినోత్సవ సందర్భంలో ప్రధాని నెహ్రూ ఒక అభినందన సందేశం పంపారు.

ప్రజాతంత్ర, సోషలిస్టు శక్తుల ఐక్యత

అవసరమని ప్ర.సో.పార్టీ కార్యవర్గతీర్మానం

పూనా; మే 24

దేశంలో నానాటికి విషమిస్తున్న రాజకీయ ఆర్థిక పరిస్థితిని గూర్చి ప్రజాసోషలిస్టుపార్టీ, జాతీయకార్యవర్గం నేడు "తీవ్ర ఆందోళన"ను వ్యక్తంచేసింది.

ఏదో సరైన చర్యలు చేపట్టి ఈ సంక్షోభ పరిస్థితిని అంత మొందిస్తే తప్ప సంక్షోభం మరింత తీవ్రమయే ప్రమాదముందని ఒక తీర్మానంలో చెప్పబడివుంది. ఈతీర్మానాన్ని నేడు ప్రారంభం కానున్న పార్టీ వార్షిక మహాసభలో ప్రవేశ పెట్టనున్నారు.

ఆ తీర్మానంలో యింకా ఇలా వుంది: దేశంలో కాంగ్రెస్ జారానికి క్షీణించిపోతోంది. దీనికి కారణం కొంత కాంగ్రెస్ సంస్థలోని బలహీనతలు: ప్రభుత్వంలో పరిపాలనా లోపాలు, లంచగొండితనం, సామాజిక, ఆర్థిక రంగాల్లో సాధించాల్సిన మార్పుల విషయమై ఎదుర్కొనే కష్టాల్ని గూర్చి ప్రజలకు తెలివిడి చేయడంలో విఫలులవడం కూడా కాంగ్రెస్ క్షీణదశకు కారణభూతులైనాయి.

ద్వితీయ ప్రణాళిక

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక యిప్పటికే చాల కష్టాల్ని ఎదుర్కొంటుందని ధరలు, నిరుద్యోగం, ప్రజల కష్టాలు మరింత ఎక్కువయ్యే ప్రమాదముందని ఆ తీర్మానంలో వుంది. ఇప్పటి కార్యవిధానాలు పరిపాలనా పద్ధతులు యింక కొనసాగితే పట్లయితే మూడవపంచవర్ష ప్రణాళిక వల్లప్రజలకు మరిన్ని బాధలు కలుగవచ్చు. దేశంలో రాజకీయఅస్థిరత్వం. ఆర్థిక సంక్షోభం గనుక ఏర్పడితే ఆ చెడుప్రభావం ప్రజాస్వామ్యంకోసం, సామాజికంకోసం కృషి చేస్తున్న యితర రాజకీయపార్టీలమీద కూడా పడుతుంది. అంచేత పాలక వర్గపార్టీ (కాంగ్రెసు) తన్నుతాను సంస్కరించుకోవాల్సిన అవసరం వుంది.

ఇతర రాజకీయ పార్టీలతో ఐక్యత

దేశంలోని యితర రాజకీయపార్టీలన్నీ చేటి అత్యవసర పరిస్థితుల్ని గుర్తించి, ఐక్యకావాలి. అనేక పార్టీలలో, గ్రూపులలోవున్న అభ్యుదయ శక్తులలో సన్నిహిత సహకారాన్ని, ఐక్యతను నెలకొల్పుకోవాలని ప్రజాసోషలిస్టుపార్టీ ఆహ్వానిస్తోంది. అట్టి ఐక్యతను పెంపొందించే బాధ్యత ఆ విధంగా ఐక్యమైన అన్ని గ్రూపులదీ, పార్టీలవారిదీను.

ప్రజాతంత్ర కార్యక్రమంపై ఆసక్తి చూపుతూ యితరుల కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న ప్రకటనలు గనుక స్పష్టంగా ఉన్నట్లయితే వాటికి ప్ర.సో. జాతీయ కార్యవర్గం హర్షంవెలిబుచ్చేదని ఆ తీర్మానంలో వుంది.

నిన్నటి చర్చలు

ఒకేస్సా వ్యవహారాలపైకాంగ్రెసు నైఖరిని కవర్నర్ చర్యను జాతీయ కార్యవర్గంవారు ఖండించారు.

అస్సాం సరిహద్దుల్లో ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితినిచర్చించి, పాకిస్తానీ సైనిక దళాలు చేసిన కాల్పుల్ని ఖండించారు. భారత ప్రభుత్వం ఈ విషయమై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్సికా దీవిలో ఫాసిస్టుతిరుగుబాటు

త్వరలో ఫ్రెంచి ప్రధాని ఫ్లిమ్లిన్ రాజీనామా సంభవమా?

పారిస్, మే 24

ఫ్రాన్సుదేశానికి దక్షిణాన, ఇటలీకి సడమరదిశగా మధ్యధరా సముద్రంలో గల కార్సికాదీవిలో ఫాసిస్టులు తిరుగుబాటు చేసి, ప్రభుత్వ భవనాలను ఆక్రమించుకొన్నారనీ, 'ప్రజాక్షేమ' సంఘాన్ని నెలకొల్పారనీ ఫ్రెంచి దేశీయ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

ఫ్రాన్సుదేశానికి చెందిన ఈ దీవి ముఖ్యపట్టణమైన అజాషియోలో ఫాసిస్టులు తిరుగుబాటుచేసి, ప్రభుత్వ భవనాలను ఆక్రమించుకొన్నారు. ఫ్రాన్సుకు, ఈ దీవికి మధ్యగల టెలిఫోను సంబంధాలు తెగిపోయాయి. ఈ దీవిలో ముఖ్య విమానాశ్రయమైన బాస్టియాతోకూడా టెలిఫోను సంబంధాలు తెగిపోయాయని రాయిటర్ విలేఖరి తెలుపుతున్నారు.

అజాషియోలో ఫాసిస్టులు "ప్రజాక్షేమ" సంఘాన్ని స్థాపించారు. అంతకుముందు వీధులలో ఫాసిస్టులు పెద్ద ప్రదర్శన జరిపారు.

కార్సికాదీవిలోని బాస్టీలో సైనిక విమానాశ్రయంలో 50 మంది గాలిరుమ్ముట సైనికులు విమాన రాకపోకలను నిలుపుచేశారని వార్తలు తెలుపుతున్నాయి.

ఆల్జీరియాలో ఫాసిస్టుల తిరుగుబాటుకు, కార్సికాదీవిలో తిరుగుబాటుకు సంబంధం గలదని తెలుస్తోంది.

ఫాసిస్టు సంఘం సమావేశం

ఆల్జీర్స్‌లోని చేటి భవనంలో ఫాసిస్టు 'ప్రజాక్షేమ' సంఘసభ్యులు సమావేశమై, గంటన్నరసేపు మంతనాలు సాగించారు. ఫ్రాన్సు, ఆల్జీరియాలలోని రాజకీయ పరిస్థితులను గురించి వారు చర్చించారట.

ఈ సమావేశంలో చేసిన నిర్ణయాలను ఆల్జీరియాలో ఫ్రెంచిసర్వసేనాని జనరల్ రావుల్ సలాన్‌కు పంపిస్తామని 'ప్రజాక్షేమ' సంఘ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆల్జీరియా అంతటికీ ప్రాతినిధ్యం వహించే ఫాసిస్టు ప్రజాక్షేమసంఘం నిన్న ఆల్జీర్స్‌లో ఏర్పడిన సంగతి జ్ఞాపకులకు విదితమే. ఈ సంఘం ఆల్జీరియాలో ఫ్రెంచి ప్రభుత్వానికి పోటీ ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని తెలుస్తోంది.

త్వరలో ఫ్లిమ్లిన్ రాజీనామా సంభవమా?

ఫ్రెంచి ప్రధాని ఫ్లిమ్లిన్ తన మంత్రివర్గం తయారుచేసిన రాజ్యాంగ సంస్కరణలను జాతీయ శాసనసభ ఆమోదించినమరుక్షణంతాను ప్రధాన మంత్రిపదవికి రాజీనామా యిస్తానని ప్రకటించారు.

ఫ్రెంచి మంత్రివర్గం ఆమోదించిన రాజ్యాంగ సంస్కరణలు నేడు జాతీయ శాసనసభలో ప్రతిపాదించబడినవి.

ప్రభుత్వానికి హెచ్చు అధికారాలు యివ్వటం, మంత్రివర్గాలు తరచు మారకుండా నివారించటం ఈ సంస్కరణల ప్రధానోద్దేశం.

(1) పార్లమెంటు సమావేశాల సంఖ్యను తగ్గించి, డిక్రీలద్వారా శాసనాలు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి వీలులు వచ్చుటం, (2) అధికారంలో వున్న మంత్రివర్గం పట్ల అవిశ్వాసం ప్రకటించే తీర్మానంలోనే కొత్త ప్రధాని మంత్రిని కూడా విధిగా సూచించటం — ఈ రెండు ఈ సంస్కరణలలోని ముఖ్యాంశాలు.

ఈ సంస్కరణలను గురించి జాతీయ శాసనసభ సార్వజనీన ఓటుహక్కు సంఘంవారు చర్చించారు.

ఈ సంస్కరణలు ఆమోదించబడుతూనే ఫ్లిమ్లిన్ మంత్రివర్గం రాజీనామా యిస్తుందా అని సార్వజనీన ఓటుహక్కు సంఘ సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ సాయపడు జాక్వేమాన్లో ప్రశ్నించారు.

ప్రభుత్వ సుస్థిరత పేరుతో మళ్ళీ రాజకీయ సంక్షోభం తెచ్చిపెట్టడం హాస్యాస్పదమైన విషయం కాదా? అవకాశంకోసం ఎదురుచూస్తున్న విద్రోహుల వత్తిడికి తలొగ్గినట్లు కాదా అని కూడా జాక్వేమాన్లో ప్రశ్నించారు.

మాన్లో ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ రాజ్యాంగ సంస్కరణలను పార్లమెంటు ఆమోదించగానే తాను రాజీనామా యిస్తానని ప్రధాని ఫ్లిమ్లిన్ ప్రకటించారు.

జాతీయ శాసనసభ అత్యవసర సమావేశం

కార్సికాలోతిరుగుబాటువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించటానికి జాతీయ శాసనసభ సోమవారంనాడు సమావేశ పర్చాలని ఫ్రెంచి మంత్రివర్గం నేటి అర్ధరాత్రి నిర్ణయించింది.

ఫ్రాన్సుకు, ఆల్జీరియాకు మధ్య రాజ్యాంగమైన తేడాలేమీ పూర్తి అయినట్లుగా ఫ్రెంచి పత్రికలు ఇప్పుడు బాహాటంగా చిత్రిస్తున్నాయి. ఇంత కాలందాకా ఈ విషయాన్ని ఫ్రెంచి పత్రికలు ప్రకటి చటానికి వీలు కాదు తూ వచ్చాయి.

ఫ్రాన్సులోని కేంద్ర ప్రాంతంలో 'ప్రజాక్షేమ సంఘం' స్థాపించబడినట్లు తెలుపుతూ కరపత్రాలు పంచిపెట్టబడ్డాయి. పారిస్ ప్రాంతపు 'ప్రజాక్షేమ సంఘం' తర్వాత ఫ్రాన్సులో రెండోవోట ఫాసిస్టు కమిటీ ఏర్పడటం ఇదే మొదలు.

ఫాసిస్టు కమిటీల ఏర్పాటును అరికట్టవలసిందని ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరుతూ 186 మంది మేయర్లు పారిస్‌లో సమావేశమై తీర్మానించారు.

ఆల్జీరియాకు ఫ్రెంచి సేనలు

ఆల్జీర్స్, మే 24

రెండువేల మంది ఫ్రెంచి పైనికులతో మార్సెల్స్‌నుండి ఒక నావ నేడు ఆల్జీరియా చేరుకుంది.

ఆల్జీరియాలో అరబ్బు జాతీయ విముక్తి పోరాటాన్ని అణచేందుకు తక్కిన దేశాలు కూడా పాల్గొనేందుకు అవకాశం ఉందని వివరణ

వాషింగ్టన్, మే 24

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంబంధించిన అజమాయిషీ విషయమై అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, సోవియట్ సాంకేతిక నిపుణులు మూడువారాల్లోగా జెనీవాలో చర్చలు ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు సోవియట్ ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

ఫ్రెంచి రిపబ్లిక్‌కు వచ్చిన ప్రమాదం

ప్రజలందరికీ ప్రధాని ఫ్లిమ్లిన్ విజ్ఞప్తి

పారిస్, మే 25

ఫ్రాన్సులో అంతర్యుద్ధం రెచ్చగొట్టేందుకు విద్రోహులు కొందరు ప్రయత్నిస్తున్నారని ఫ్రెంచి ప్రధాని ఫ్లిమ్లిన్ నేడు రేడియోలో ప్రసంగిస్తూ ఆరోపించారు.

కార్సికాదీవిలో తిరుగుబాటు జరిగిందన్నవార్త చేరగానే ఫ్రెంచి మంత్రివర్గం గత అర్ధరాత్రి సమావేశమైంది. ఆ సమావేశం అనంతరం ఫ్రెంచి ప్రధాని ఫ్లిమ్లిన్ ప్రజలందరినీ ఉద్దేశించి, ఇలా ప్రసంగించారు.

కార్సికాదీవిలో విద్రోహులు తిరుగుబాటుచేసి అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు. ఈ చర్యవల్ల అంతర్యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం అతిశీఘ్రమైంది. ఫ్రాన్సులో పరిస్థితి కూడా ప్రమాదకరంగానే వున్నది.

కార్సికాలో తిరుగుబాటుద్వారా అధికారం హస్తగతం చేసుకొన్న విద్రోహుల ఆశలకు పాటించవలదని అక్కడి పైనికులకు, పౌర ఉద్యోగులకు ఫ్రెంచి ప్రభుత్వం ఆదేశాలు పంపించినదని ప్రధాని ఫ్లిమ్లిన్ ప్రకటించారు.

కార్సికాలో తిరుగుబాటులో పాల్గొన్న వారందరినీ శిక్షిస్తామని ఆయన తెలిపారు.

ఆల్జీరియాలో ప్రజలు తిరగబడితే, వారిలోని ఆశలకు కారణం కలదని అనుకోవచ్చు. కాని, కార్సికాలోనివారు తిరగబడటానికి కారణం ఏమిటో దురూహ్యం అని ఆయన అన్నారు.

సౌరభత్వాలకు ప్రమాదం ఏర్పడుతున్నదని, ఫ్రెంచిరిపబ్లిక్ కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపైన కలదనీ, ఫ్రెంచి పౌరులందరూ ప్రభుత్వానికి బాటగా సమ్మిళితం కావాలనీ ఫ్లిమ్లిన్ విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం

కొడమంచిలిలో మే 30, 31, జూన్ 1, 2 తేదీలలో

విజయవాడ, మే 25

పశ్చిమగోదావరిజిల్లా కొడమంచిలో జరిగే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ సమావేశానికి వచ్చే సభ్యులు యీ దిగువ సూచనలను గమనించవలసిందిగా రాష్ట్రకమిటీ కార్యాలయంవారు ప్రకటిం చేశారు.

కొడమంచిలి విజయవాడనుంచి వచ్చేవారు తాడేపల్లిగూడెంలో దిగి కోడేరుబస్సుఎక్కి కొడమంచిలిలో దిగాలి. రాజమండ్రి వైపునుంచి వచ్చేవారు నిడదవోలులో నరసాపురం బస్సుఎక్కి మార్టేరులో దిగాలి. అక్కడనుంచి కోడేరుబస్సు ఎక్కితే కొడమంచిలిలో దిగవచ్చు.

హైదరాబాద్, మే 24

ఆంధ్రలో చిన్న మొత్తాలపొదుపు ఉద్యమాన్ని ప్రారంభించే సేవిమయం పెంచాలనుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకోనున్నారని శిక్షిస్తానని ఆయన తెలిపారు.

ఇంజనీరింగ్ - టెక్నికల్ పరీక్షలు

సివిల్, మెకానికల్ & ఎలక్ట్రికల్, టెలిగ్రాఫ్ ఇంజనీరింగు, టెలిఫోన్ ఇంజనీరింగు గ్రూపులలో గవర్నమెంటు లోయరు, హయ్యరుగ్రేడ్ టెక్నికల్ పరీక్షలు, రేడియో టెక్నీషియన్లు, సివిల్ & మిల్రి ఎన్‌జిన్యూటీ లండను వారి పరీక్షలు శిక్షణ అప్పజెబుతాము.

S. S. L. C. ఎప్రిల్ ప్లాన్సులో చదువ వచ్చును. పోస్టులు వసతి గదులు. మ. 1-0-0 నుండి ప్రాస్పెక్టస్సు, అడ్మిషను ఫారములు, మరి మ. 3-30 నుండి సెలవులు, పరీక్షాప్రమాణాల రాలేక రేండరు పొందవచ్చును.

ఎమర్సన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

P. O. బాక్సు 345, గాంధీనగరం, విజయవాడ

PUBLICITY ARTS

విళంబినామ సంవత్సర
చాంద్రమాన జ్యేష్ఠమాసం
శుద్ధ అష్టమి సా॥ 6-7
మఘ ,మా॥ 11-10

విశాలాంధ్ర

సోమవారం 26-5-58
శకమాన జ్యేష్ఠం 5-1880

కేరళ విద్యాబిల్లు: సుప్రీంకోర్టు సలహా

రాష్ట్రపతి కోరిక మేరకు కేరళ విద్యా బిల్లులోని కొన్ని క్లాజులపై సుప్రీంకోర్టువారు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. విద్యాబిల్లులోని 3 వ క్లాజులోని 5 వ సబ్ క్లాజు మినహా మిగతా క్లాజులన్నీ భారత రాజ్యాంగానికి అనుగుణంగానే ఉన్నాయని తెలియజేశారు. మెజారిటీ జడ్జీల అభిప్రాయంతో భేదించిన జస్టిస్ వెంకట్రామయ్యర్‌గారు 3 వ క్లాజులోని 5 వ సబ్ క్లాజు సైతం, అన్ని సందర్భాలలోనుకాక; 14, 15 క్లాజులద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి దఖలుపడే అధికారాలకు సంబంధించిన మేరకు మాత్రమే భారత రాజ్యాంగానికి విరుద్ధమని తెలియజేశారు.

కేరళ విద్యాబిల్లును 1957 సెప్టెంబరులో రాష్ట్రశాసనసభ ఆమోదించింది. ప్రైవేటు స్కూలు మేనేజర్ల దయాధర్మాలపై ఆధారపడి ఉంటున్న ఉపాధ్యాయుల స్థితి గతులను బాగుచేసి, వారికి సక్రమంగా నెలజీతాలు ముట్టేటట్లు చూడటానికి, విద్యా ప్రమాణాలు కాపాడటానికి కేరళ విద్యా బిల్లు ఉద్దేశించబడింది. కనీస ప్రమాణాలకుకూడా కట్టుబడని స్కూళ్ళ నిర్వహణను, అవసరమైతే ప్రభుత్వమే తీసుకునే అవకాశాన్నికూడా బిల్లు కలిగించింది.

కేరళలోని కేథలిక్ మతాధిపతులు, ఈ బిల్లు మైనారిటీల హక్కులకుభంగకరమని ఆందోళన లేవదీశారు. రాష్ట్ర కాంగ్రెసు నాయకులు సైతం కమ్యూనిస్టు ప్రభుత్వంపైగల గుడ్డి వ్యతిరేకతతో, కేథలిక్ అభిమృద్ధి నిరోధక మతాధికారుల వాదనను బలపరిచారు. ఈ ఆందోళన ఫలితంగా రాష్ట్రపతి బిల్లులోని కొన్ని క్లాజులపై తమ అభిప్రాయం చెప్పవలసిందిగా సుప్రీంకోర్టును కోరారు.

బిల్లుద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి దఖలుపడే అధికారాలు ఒక విధానం ప్రకారం అమలుజరుగుతాయనే నమ్మకం లేదని వ్యతిరేకులు లేవనెత్తిన వాదనలను సుప్రీంకోర్టు నిరాకరించింది. రాష్ట్రంలోని విద్యాసంస్థల నిర్వహణను, విద్యా ప్రమాణాలను, అభివృద్ధి చేయటమే బిల్లు లక్ష్యమని సుప్రీంకోర్టు తెలియచేసింది. బిల్లులోని క్లాజులన్నిటినీ ఈ సాధారణ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకునే పరిశీలించాలని కూడా స్పష్టం చేసింది

భారత రాజ్యాంగంలోని 30 (1) సూత్రాన్ననుసరించి మైనారిటీ వర్గాలవారు తమ ఇష్టమొచ్చిన విధంగా సాత శాలలను స్థాపించి, నిర్వహించుకోవచ్చు. కాని రాజ్యాంగంలోని 45 వ సూత్రం ప్రకారం నిర్బంధోచిత విద్యాబోధన ప్రవేశపెట్టే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమిస్తుంది. "ఈ రెండు సూత్రాలు కొంత వరకు పరస్పర విరుద్ధంగా ఉన్నట్లు కన్పిస్తున్నాయని, కనుక వీటిని సమన్వయపర్చవలసిన అవసరం" ఉన్నదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నదని సుప్రీం కోర్టువారు అభిప్రాయపడిన 3 వ క్లాజులోని 5 వ సబ్ క్లాజు సవరించి, కేరళ విద్యాబిల్లు అమలులోకి వచ్చినపిమ్మట బిల్లులోని నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభించబడిన వీ క్రొత్త పాఠశాలను, లేక పాత పాఠశాలలోని కొత్త తరగతులను ప్రభుత్వం గుర్తించ నక్కరలేదు. బిల్లులోని 20 వ నిబంధన సవరించి ప్రాథమిక తరగతులలోని విద్యార్థులనద్దినుండి ఎట్టి జీతాలను పాఠశాలలు వసూలు చేయరాదు. కాని ఈ సూత్రం పాటిస్తే మైనారిటీ వర్గాలవారు పాఠశాలలు నిర్వహించుట ఆర్థికంగా అసాధ్యమౌతుందని బిల్లును వ్యతిరేకించిన వారన్నారు. ఈ క్లాజు ద్వారా మైనారిటీలు తమ ఇష్టంవచ్చిన విద్యాబోధన సాగించుకో వచ్చునని రాజ్యాంగంలో పొందుపరచబడిన హక్కులకు భంగం కలుగుతున్నదనికూడా వారు వాదించారు.

సుప్రీంకోర్టు ఈ ఒక్క అంశాన్ని మాత్రం ఆమోదించింది. ప్రాథమిక తరగతులలో విద్యార్థులనుండి జీతాలు వసూలుచేయటం నిర్బంధోచిత ప్రాథమిక విద్యా విధానానికి వ్యతిరేకమైనప్పటికీ, మైనారిటీ వర్గాల హక్కుల రక్షణదృష్ట్యా ఆ మినహాయింపు అవసరమని తెలియజేసింది.

మెజారిటీ అభిప్రాయంతో భేదిస్తూ జస్టిస్ వెంకట్రామయ్యర్‌గారు, ప్రభుత్వ గుర్తింపు పొందాలంటే, ప్రతి పాఠశాల కొన్ని కనీస నియమాలను పాటించవలసి ఉంటుందని అన్నారు.

మైనారిటీ వర్గాల పాఠశాలలు అనే పేరుతో ప్రాథమిక తరగతులలో విద్యార్థులనుండి జీతాలు వసూలుచేయుచున్నారు అని అంగీకరించినట్లయితే, దేశంలో నిర్బంధోచిత ప్రాథమికవిద్య ప్రవేశపెట్టటం అసాధ్యమే కాదన్నారు. ఆ విధంగా రాజ్యాంగంలోని 45వ సూత్రం నిరుపయోగమౌతుందని తెలియజేశారు. మైనారిటీ వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన గ్యారంటీలు మెజారిటీ వర్గాలవారి దాడినుండి తట్టుకోటానికి మాత్రమేగాని, మెజారిటీ వర్గంనుండి అదనపు సౌకర్యాలను గుంజుకోటానికి కాదన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై కేరళ విద్యామంత్రి శ్రీ జోసఫ్ ముండస్సెరీ వ్యాఖ్యానిస్తూ, రాజ్యాంగవిరుద్ధమని సుప్రీంకోర్టువారు అభిప్రాయపడిన 3 వ క్లాజు 5 వ సబ్ క్లాజును మొత్తం తీసివేసినా ఈ బిల్లు లక్ష్యాలకు ప్రమాదం లేదన్నారు. సుప్రీంకోర్టు అభిప్రాయాలు మొత్తంమీద కేరళ ప్రభుత్వానికే విజయమేనని కూడా స్పష్టంచేశారు రాష్ట్ర ఎతినుండి త్వరలో తమకు అవసరమైన ఆదేశాలు రాగలవని ఆశిస్తున్నామని, బిల్లును జూన్ శాసనసభ సమావేశంలో ప్రవేశపెడుతామనీ అన్నారు.

రైతులకు తక్షణ ప్రయోజనం కలిగించే చిన్న సమస్యలపై కేంద్రీకరణ

అవసరమని కార్యదర్శి నివేదికపై జరిగిన చర్చలో పెక్కుమంది ప్రసంగాలు

వైరా, మే 24

ఆంధ్రప్రదేశ్ రైతు మహాసభలో నిన్నా, నేడు కార్యదర్శి నివేదికపై చర్చలు జరిగాయి. రైతుఉద్యమాన్ని సుసంఘటితం చేయాలంటే ప్రాజెక్టులవంటి పెద్ద సమస్యలపై ఆందోళన చేయటంతోపాటు, రైతులకు తక్షణం కొంతమేలు చేకూర్చే ఎరువులు, అప్పులు, సహకార సంఘాలవంటి సమస్యలపై కూడా కేంద్రీకరించి పనిచేయాలని చర్చలో పాల్గొన్న పెక్కుమంది ప్రతినిధులు సూచించారు.

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ సంఘం తరఫున గుంటూరు బాపనయ్యగారు తమ అభినందన సందేశం ఇచ్చారు.

ఇటు రైతులుగాని, అటు వ్యవసాయకూలీలుగాని, తిరుగుతున్న సమస్యలూ ఇరువురికీ సమాన బాధ్యతగల జాతీయ సమస్యలనూ ఒంటరిగా పరిష్కరించుకోలేరని, ఐక్యంగా కృషిచేయటం ద్వారానే పరిష్కరించుకోగలుగుతామని బాపనయ్యగారన్నారు.

ఆర్థికస్థితిలో తరతమ భేదాలున్నాయి కాబట్టి ఐక్య ఉద్యమం సాధ్యం కాదనటం సరికాదన్నారు.

కూలి, ధాన్యం ధరల మధ్యనున్న సమస్యలను ఏకకాలంలో కొనసాగిస్తున్న ప్రకాశం పంతులు పరిష్కారంలో తేడాపోయినా, న్యాయమైన విధంగా నిర్ణయించటంద్వారా ఐక్యతను పెంపొందించుకోవటానికి అవకాశం ఉంటుందని శ్రీ బాపనయ్యగారన్నారు.

పిమ్మట కార్యదర్శి నివేదికపై చర్చను కొనసాగిస్తూ శ్రీ సదాశివన్ (అనంతపురం) గారు ఇలా అన్నారు:

తమ జిల్లాలో ఏడాది విడిచి ఏడాది వస్తున్న కరువువల్ల అప్పుల భారం మోయలేనిదిగా తయారైన పరిస్థితిని వివరించారు.

కేవలం ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తికి ఆందోళన చేయటం, ఏ భూస్వామి దౌర్జన్యాలకో వ్యతిరేకంగా పోరాడటమే రైతుఉద్యమం కాదని, ఆ పరిమితులన్నిటినీ దాటి ఇటుంచి అటు, అటునుంచి ఇటు మార్చివేయబడిన గ్రామాలలో భూమికి సంబంధించిన చట్టాలు అమలు పరచటంలో ఇబ్బందులు వివరించారు.

శ్రీ బొడ్డా నరసయ్య (నల్లగొండ): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఏర్పడుతున్న అనేక సమస్యలను కార్యదర్శి రిపోర్టులో ప్రస్తావించలేదనీ, ఇది చాలా అవసరమనీ చెప్పారు.

మరికొంతమంది ప్రతినిధులు మాట్లాడిన అనంతరం కార్యదర్శి శ్రీ పై. వి. కృష్ణారావుగారు చర్చకు జవాబిస్తూ, 20 జిల్లాల ఉద్యమంపైనా పట్టు ఏర్పరచుకోవటానికి ఉభయ ప్రాంతాల్లోనూ వందలకొలది గాలగల భూమికి సంబంధించిన చట్టాలను అర్థం చేసుకోవటానికి ఇంకా కొంత సమయం తీసుకొంటుందన్నారు. బలమైన కేంద్రకార్యాలయం పని చేస్తున్నపుడు ఇంకా సమగ్రమైన రిపోర్టు ప్రవేశపెట్టడానికి సాధ్యమయ్యేదనీ, క్రింద కమిటీలు రిపోర్టులు పంపటంకూడా ఒక బాధ్యతగా స్వీకరించాలనీ అన్నారు.

నర్సు ముగిసిన అనంతరం ఉద్యమ ఉత్పత్తిదాయకపై అస్మదీయం పన్నెత్తిచూపాలనే పద్ధతి రద్దు చేయాలనీ, పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం పూనుకోవాలనీ రెండు తీర్మానాలను సభవారు అంగీకరించారు.

తెలంగాణాలో నిర్బంధదారీ చట్టంలోని 47 వ సెక్షనును సవరించాలని మరొక తీర్మానం చేయబడింది.

నిన్నటిదనం సమీపేడ్‌పూర్‌లో జరిగిన కాల్పులను తీవ్రంగా నిరసిస్తూ ఇంకో తీర్మానం అంగీకరించారు.

సభ నాయంత్రానికి వాయిదా పడింది.

వాలిరోజు చర్చలు

23 వ తేదీన కార్యదర్శి నివేదికపై చర్చ ప్రారంభమైంది. చర్చను ప్రారంభిస్తూ, కృష్ణాజిల్లా ప్రతినిధి శ్రీ వల్లంశెట్టి సత్యేశ్వరరావుగారు ఇలా అన్నారు: సమాజ వికాస కేంద్రాలు, కమ్యూనిటీ ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పథకాలకు ప్రభుత్వం లక్షల రూపాయలు కేటాయిస్తోందని, ఈ వనరులన్నిటి

ప్రదేశ్ రైతుకూలీ సంఘ ఆవిర్భావ సంఘాధ్యక్షులు
శ్రీ కొండబోలు వెంకయ్యగారు

వీటిని సమన్వయ పరచలేక పోతున్నామన్నారు.

శ్రీ కొండనపల్లి వెంకట్రామారావు(నల్లగొండ): పాకిస్థాన్‌మతి పారిపోయినవారి భూములపై హక్కుల విషయంలో ఏర్పడుతున్న ఇబ్బందులు, ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల సరిహద్దుల్లో ఇటుంచి అటు, అటునుంచి ఇటు మార్చివేయబడిన గ్రామాల్లో భూమికి సంబంధించిన చట్టాలు అమలు పరచటంలో ఇబ్బందులు వివరించారు.

శ్రీ యం. రామారావు(శ్రీకాకుళం జిల్లా) మాట్లాడుతూ, స్వాధీనం చేసుకొన్న జమీందారీ గ్రామాల్లో మేనేజరు ఇరిగేషన్ డిపార్టుమెంటువారు చేసిన పనులనే మైనరు ఇరిగేషన్ డిపార్టుమెంటువారు కూడా కొలతలువేసి తాము చేసినట్లు రికార్డులలో నమోదు చేసుకొని డబ్బు దుర్వ్యయం చేస్తున్నారని తెలియజేశారు. కనుక ఒకే డిపార్టుమెంటుకు ఈ పనులు అప్పగించాలన్నారు. ఈ దుర్వ్యయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చి రైతుసంఘం రైతులు మన్ననలను పొందిందని చెల్లడించారు.

ప్రభుత్వం స్వాధీనం తీసుకొని జమీందారీ గ్రామాల్లో ప్రభుత్వం శిస్తు వసూలుచేస్తూన్న, అక్కడ చెరువు రిపేర్లు మాత్రం చేయక నిరాకరిస్తుందని విమర్శించారు.

శ్రీ నేతి సుబ్బారావు (ఏజన్సీ ప్రాంతం): ఏజన్సీలోని కోయ ప్రాంత ప్రజల పరిస్థితులను, మార్కెటింగు అవసరాలనూ గురించి వివరించారు.

రాత్రి జరిగిన బహిరంగ సభలో యంగళగిరి దళంవారు బుర్రకథ, ఏసుదాసు చప్పలవాయిద్యం, కోనూరి పున్నయ్యగారి 'అర్జున తీర్థయాత్ర' హరికథా కాలక్షేపమూ ఏర్పాటు చేయబడ్డాయి.

కేరళలో బల్బుల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, మే 24

తిరువనంతపురంలో ఎలక్ట్రిక్ బల్బుల ఫ్యాక్టరీని స్థాపించడంకోసం ఒక ప్రయివేటు కంపెనీకి కేంద్ర ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసింది.

ఈ ఫ్యాక్టరీని ఇక్కడి పారిశ్రామిక కేంద్రంలో నెలకొల్పుతారు. దేశంలో బల్బుల ఉత్పత్తి అవసరానికి మించి జరుగుతున్నదని చెప్పి కేంద్ర ప్రభుత్వం లైసెన్సు ఇవ్వనవసరం నిరాకరించింది. కాని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిన్న లైసెన్సు కమిటీ సమావేశానికి ఒక అధికారిని పంపి లైసెన్సు విషయమై నచ్చజెప్పింది. ఇప్పుడు కమిటీ వారు లైసెన్సు నిచ్చినట్లు వార్త చేరింది.

రష్యా-భారత విమాన ఒడంబడిక

న్యూఢిల్లీ, మే 24

భారత-సోవియట్ దేశాల మధ్య నేరుగా విమానరాకపోకల విషయమై ఒడంబడిక వచ్చే వారంలో జరుగవలదని ఇక్కడ అధికారులు తెలిపారు.

ఉభయదేశాలమధ్య విమాన రాకపోకల విషయమై భారత సోవియట్ విమాన ప్రతినిధి వర్గాలమధ్య గత నాలుగు నెలలుగా జరుగుతున్న సంప్రతింపులు "సంతృప్తికరంగానే" వున్నట్లు తెలుస్తోంది.

ఈ విషయమై ఒక ఒడంబడిక కుదుర్చుకునేందుకు ఉభయ దేశాల ప్రతినిధివర్గాలు చర్చలు జరుపుకున్నారు. జూన్ 2 వ తేదీన ఒడంబడిక మీద సంతకాలు జరుగవచ్చునని తెలుస్తోంది. ఈ ప్రధాన ఒడంబడికతోపాటు, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్-ఏరోఫ్లాట్ విమాన సంస్థలమధ్య ఒక ప్రత్యేక ఒడంబడికకైకూడా అదేరోజున సంతకాలు జరుగుతాయని భావించబడుతోంది.

సోవియట్ విమాన ప్రతినిధివర్గానికి నాయకుడు విమానశాఖాధిపతి మార్షల్ యుగారేవ్ భారత ప్రతినిధి వర్గానికి నాయకుడుగా పౌర విమాన కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్ ఎస్ ఫిలిప్. శ్రీ కె. కె. ఉన్నితదితర్లు చర్చలలో పాల్గొన్నారు.

'సోషలిస్టు శిబిరం ఐక్యతను కంటిలో పాపలా కాపాడాలి'

చైనా కమ్యూనిస్టు మహాసభ ఆమోదించిన నివేదికలో రివిజనిస్టు పోకడలపై నిశిత విమర్శ

పెకింగ్, మే 24

యుగోస్లావియా కమ్యూనిస్టులీగ్ కార్యక్రమం ఆద్యంతం రివిజనిస్టు పోకడలతో నిండివున్నదని చైనా కమ్యూనిస్టు మహాసభ విమర్శించింది. సోషలిస్టుశిబిరం ఐక్యతను కంటి పాపలాగా కాపాడుకోవాలని ఉద్బోధించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ మహాసభ గత 18 రోజులుగా జరిగింది. ఈ మహాసభలో మొత్తం వేయిమంది ప్రతినిధులు పాల్గొన్నారు. వారు కోటి 20 లక్షల మంది చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

అధ్యక్షుడు మావోసేటుంగ్, సూపర్ మార్షల్, ప్రధాని చౌఎన్‌లై, విదేశాంగమంత్రి చెన్ ఈ వంటి ప్రముఖ నాయకులతో సహా మొత్తం 262 మంది ఈమహాసభ చర్చలలో పాల్గొన్నారు.

పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శులలో ఒకరైన టాన్ చెన్ లిన్ 12 సంవత్సరాల వ్యవసాయ పథకాన్నొకదానిని మహాసభలో ప్రతిపాదించారు. వరదలు, వర్షాభావంవల్ల సంభవించే ప్రమాదాలను ఎదుర్కొనానికి రైతులు సదాసంసిద్ధులైవుండాలని ఈ నివేదికలో హెచ్చరించారని నవచైనా వార్తాసంస్థ తెలుపుతుంది.

చైనాదేశం వ్యవసాయ రంగంలోను, పారిశ్రామిక రంగంలోను అద్వితీయ విజయాలు సాధించగల దన్న విశ్వాసాన్ని ఈ మహాసభ ప్రకటించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ 8 వ జాతీయ మహాసభ ద్వితీయ సమావేశం నిన్నటితో సమాప్తమైంది. చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి- చైనా ఉపప్రధాని టెంగ్ సియావోపింగ్ ప్రతిపాదించిన నివేదికను మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

యుగోస్లావియా కమ్యూనిస్టు లీగ్ ఆమోదించిన కార్యక్రమం ఆద్యంతం వక్రభాష్యాలతోనే నిండి వున్నదని టింగ్ సియావోపింగ్ తన నివేదికలో పేర్కొన్నారు.

యుగోస్లావ్ కమ్యూనిస్టులీగ్ ఆమోదించిన కార్యక్రమం సోజలిజానికి బురదపూస్తూ, పెట్టుబడిదారీ విధానాన్ని పొగడుతోంది; శ్రామిక నియంతృత్వంపై బురదజల్లుతూ, భూర్జువా నియంతృత్వాన్ని ఉగ్గడిస్తున్నది. సోవియట్ యూనియన్ నాయకత్వాన గల సోషలిస్టు శిబిరాన్ని తూలనాడుతూ అమెరికా నాయకత్వానగల సామ్రాజ్యవాద శిబిరాన్ని ప్రస్తుతిస్తున్నది" అని ఈ నివేదికలో నిశితంగా విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన కార్మికవర్గం పెట్టుబడిదారీ విధానానికి, సామ్రాజ్యవాద శిబిరానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించటం యుగోస్లావ్ కమ్యూనిస్టులకు యిష్టంలేకున్నదనీ, శ్రామిక విప్లవానికి, శ్రామిక నియంతృత్వానికి వారు తిలోదకాలు యిస్తున్నారనీ ఈ నివేదికలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన ఆధునిక రివిజనిజాన్ని గట్టిగా ప్రతిఘటించాలనీ, సోషలిస్టు ఐక్యతను కంటిపాపలాగా కాపాడుకోవాలనీ ఈ నివేదికలో ఉద్ఘాటించారు.

పొరపాట్లు సరిదిద్దు ఉద్యమం, మితవాద వ్యతిరేక పోరాటం విజయవంతమైనవని ఈ మహాసభ చర్చలు నిరూపిస్తున్నవని నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యానించింది. సోషలిస్టు మహా నిర్మాణంలో చైనా ప్రజలు వేగంగా పురోగమించటానికి పైన పేర్కొన్న రెండు ఉద్యమాలు దోహదమివ్వగలవని ఆ వార్తాసంస్థ వివరించింది.

ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల మహాసభ

హైద్రాబాదు, మే 24

"నాల్గవ తరగతి ఉద్యోగులు అనే కొత్తవర్గం ఒకటి పుట్టింది. ఇది పుట్టుకతో అల్పబలం కలదికాదు. బలవంతాన నెత్తినెక్కిన కులం" అని ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ ప్రతినిధులను స్వాగతమిస్తూ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ మీరాజ్ సూఫీ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నాల్గవతరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ నేడిక్కడ మహమ్మద్ మస్తాన్ అధ్యక్షతను ప్రారంభమైంది. రాష్ట్రం నలుమూలలనుంచి వచ్చిన ప్రతినిధులు తమ నివాసంనుంచి మహాసభాస్థలికి ఊరేగింపుగా వచ్చారు.

శ్రీ సూఫీ ప్రసంగిస్తూ నాల్గవతరగతి ఉద్యోగులకు ప్రాథమికావసరాలుకూడా తీరడంలేదనీ, దానివల్ల వారు సంఘంలో ఎదుగు బొదుగులేకుండా పడివుంటున్నారనీ, చాలీచాలనీ జీతాల మూలంగా వారు తమ బిడ్డలకు తగిన చదువు కూడా చెప్పించుకొనలేక పోతున్నారనీ పేర్కొన్నారు. చదువు లేకపోవడంవల్ల చప్రాసీల బిడ్డలు తిరిగి చప్రాసీలుగానే తయారు కావలసి వస్తున్నదన్నారు. బాగా వెనుకబడిన హరిజనులకు కూడా క్రమక్రమంగా సంఘంలో సముచిత స్థానం కల్పిస్తున్న యీ రోజుల్లో చప్రాసీల బిడ్డలకు కనీససౌకర్యాలు కూడా లేకపోవడం శోచనీయమన్నారు.

మహాసభను సహకార మంత్రి శ్రీ పెదాపాటి నవాజ్‌జంగ్ ప్రారంభించారు. మంత్రులూ, కార్యదర్శులూ ప్రభుత్వ యంత్రంలో ఎలా భాగమో చప్రాసీలుకూడా అలాగే ప్రభుత్వంలో ఒక భాగమన్నారు. కొంతమంది ఉద్యోగులు చప్రాసీల చేత నానారకాల పనులు చేయించడాన్ని ఆయన ఖండించారు.

చప్రాసీల కష్టాలు తనకు తెలుసుననీ, ఇటీవల ప్రభుత్వం నియమించిన కమిటీకూడా వారి పరిస్థితిని పరిశీలిస్తుందని చెప్పారు.

చుక్క ఇళ్ళ పథకాన్ని, ఉచిత ప్రాథమిక విద్యాసౌకర్యాలను చప్రాసీలు వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు. కాంగ్రెసు, కమ్యూనిస్టు, సోషలిస్టులాంటి రాజకీయపార్టీలతో జోక్యం పెట్టుకొనవద్దని చెప్పారు.

చిన్న పత్రికలసంపాదకుడు శ్రీ అనగాని భగవంతరావుయాదవాంధ్రమహాసంఘంతో సంబంధించేటట్లుగా ఈ మహాసభ జరపడం సంతోషదాయకమన్నారు.

శుభాకాంక్షలు

మహాసభ విజయవంతం కావాలని కోరుతూ కేరళముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కేంద్రరక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్, ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్ ప్రభృతులు సందేశాలు పంపారు.

అధ్యక్షుని పత్రికాగోష్ఠి

మొన్న నాల్గవతరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ముర్తాజా పత్రికలవారితో ప్రసంగిస్తూ చప్రాసీల నిస్పృహనీతిని గురించి వివరించారు. చప్రాసీలలోకూడా అనేకరకాల జీతాలవారున్నారనీ, కాని మొత్తంమీద అందరి జీతాలూ చాలా తక్కువగా వున్నాయనీ ఆయన తెలిపారు.

18 రూపాయలనుంచి 35 రూపాయల వరకూ మూలవేతనం, అందరికీ 29 రూపాయల చొప్పున కరువు భత్యం వస్తున్నాయన్నారు. కొన్ని రాష్ట్రాలలో చప్రాసీలకు భత్యంతో సహా 80 రూపాయలు కూడా వస్తున్నాయన్నారు.

ప్రస్తుత కరువు భత్యాన్ని మూలవేతనంతో కలిపి, జీవన వ్యయనూచి ప్రకారం కొత్తగా కరువు భత్యం ఏర్పరచాలని ఆయన కోరారు.

చప్రాసీలు కొందరు అయిదు, పదేళ్లుగా పనిచేస్తున్నా వారి ఉద్యోగం భద్రం చేయడంలేదనీ, ఈవిషయంలో నిబంధనలను అమలు జరపాలనీ కోరారు.

యూనియన్‌నిప్రభుత్వం గుర్తించినప్పటికీ వారు తమ ఇబ్బందులను తెల్పుకొనేవిషయంలో కొన్ని నిర్బంధాలను ప్రభుత్వం విధించిందనీ, దీనివల్ల యూనియన్ ఉనికి అర్థరహితమవుతున్నదనీ ఆయన అన్నారు. ఇటీవల మెదకులో తహసీల్దారు ఇంట్లో పనిచేస్తున్న చప్రాసీ కాళ్ళువిరగగొట్టుకొన్నాడనీ, అలాంటి సందర్భాల్లో యూనియన్ ఏమి చేయడానికీ వీలు లేకుండా పోవటమే ముర్తాజా అన్నారు.

చప్రాసీల పని గబ్బిలాలమాదిరిగా వుందనీ, కార్మిక చట్టాలు కాని, ఉద్యోగుల నిబంధనలు కాని వీరికి వర్తించడం లేదనీ విమర్శించారు. ఏదైనా ఉద్యోగి ఇంట్లోనైనా పని చేయుటకు చప్రాసీ అనడానికి వీల్లేదు. వారు నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసుకోడానికివీల్లేదు. చేసే అర్జీలు ఆఫీసర్లద్వారా చేయాలి. వారిద్వారా న్యాయం కలగడం అంతంతమాత్రమనీ ఆయన అన్నారు. చప్రాసీలు మొదటిసారిగా సంఘటితమై ఈ మహాసభ జరుపుకొంటున్నారనీ, త్వరలోనే తమ ఇబ్బందులు తొలగగలవని ఆశిస్తున్నారనీ ఆయన చెప్పారు.

యంత్రపరికరాల్ని దిగుమతి చేసుకునేవారికి లైసెన్సులు

న్యూఢిల్లీ, మే 24

అనువాయితీగా వస్తున్న దిగుమతి దారులు ప్రస్తుత అర్థ సంవత్సరానికి విదేశాల్నుండి యంత్ర సామాగ్రిని దిగుమతి చేసుకొనేందుకు లైసెన్సులు యివ్వడానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందని ఒక అధికార ప్రకటన వెలువడింది.

నూటికి 40 వంతులు సాధారణ లైసెన్సులు, 40 వంతులు స్టెర్లింగు ప్రాంతాలతో జరిపే దిగుమతులకు లైసెన్సులు కేటాయించినట్లు ఆప్రకటనలో వుంది.

సవరణ

ఆంధ్ర ప్రభుత్వానికి వాటాలు గల సింగరేణి బొగ్గుగనులు, రాజమండ్రి పేపరు మిల్లువంటి పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఉద్యోగుల వేతన సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతనసంఘం పరిశీలిస్తుందని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మొన్నటిపత్రికా గోష్ఠిలో చెప్పినట్లు 'విశాలాంధ్ర'లో ప్రకటించబడింది. ఇది పొరపాటు. అలాంటి పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఉద్యోగుల వేతన సమస్య కూడా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతనసంఘం పరిశీలిస్తుందని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మొన్నటిపత్రికా గోష్ఠిలో చెప్పినట్లు 'విశాలాంధ్ర'లో ప్రకటించబడింది. ఇది పొరపాటు. అలాంటి పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఉద్యోగుల జీతభత్యాల సమస్య రాష్ట్ర వేతనసంఘం పరిశీలనాంశాలలో లేదని ముఖ్యమంత్రిగారు స్పష్టంచేశారు. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం. (సం.)

సుప్రీంకోర్టు అభిప్రాయం

సుప్రీంకోర్టు అభిప్రాయం ప్రకటన పిమ్మటనైనా, కేరళలోని ప్రతిపక్షాలవారు విద్యాబిల్లుపట్ల తమ మొండి వ్యతిరేకతను వదలుకోవటం సముచితంగా ఉంటుంది. విద్యా ప్రమాణాలను పెంచటానికి, ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచటానికి ఉద్దేశించబడిన కేరళ విద్యాబిల్లును బలపరచవని ఉంటుంది.

కేథలిక్ అభివృద్ధి నిరోధకులతో తామసి ఇక్కడ పర్వలేచుకున్న కలయికగానే విమర్శిస్తే, కేరళ కాంగ్రెసువారు విద్యాబిల్లు విషయమై ఇకనైనా విజ్ఞతను ప్రదర్శించ గలరా?

'అమృతసర్ కమ్యూనిస్టుసభ అమృతం ప్రసాదించింది'

భూదానోద్యమ నాయకుడు శ్రీ ప్రభాకర్ జీ ప్రశంస

మాచర్ల, మే 21 న విలేకరి సాధించాడన్నారు.

"కమ్యూనిస్టుపార్టీ అమృతసర్‌లో సమావేశమై, దేశానికి అమృతాన్ని ప్రసాదించింది. వారు నేడు తీసుకొన్న పంథా ఎంతో ఆశాజనకంగా ఉంది" అని ఆంధ్రప్రదేశ్ భూదానోద్యమ నాయకులు శ్రీ ప్రభాకర్‌జీ నేడిక్కడ - జరిగిన భూదాన కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు. కమ్యూనిస్టులు హింసావాదులనటం కూడ సరియైనది కాదని కూడా అన్నారు.

సభ మాచర్ల పంచాయితీ బోర్డు కార్యాలయం ఆవరణలో జరిగింది. భూదాన ఉద్యమ నాయకులైన శ్రీ ప్రభాకర్‌జీ, ఆర్. రామలింగారెడ్డి, వి. వి. చారి, శ్రీ బొజ్జా ఆదినారాయణ, వేమూరామగురువు (కాంగ్రెస్), కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డి, కిర్నూపరు కోటయ్య (సోషలిస్టు) మొదలగు ముఖ్యులు వచ్చారు.

శ్రీ రామలింగారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ ప్రముఖనాయకులు శ్రీ ప్రభాకర్ జీ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"మహర్షి మార్క్స్ చేసిన సామ్యవాదబీజం ఈనాడు ప్రపంచమంతటా వ్యాపిస్తోంది.

తెలంగాణాలో కమ్యూనిస్టులనాయకత్వాన, జమీందార్లకు వ్యతిరేకంగా భూదానంతో కూడుకున్న ప్రజా యుద్యమం పురుకలెత్తింది. ప్రభుత్వం దాని నణచేందుకు పూనటం, కమ్యూనిస్టులు ఎదురుదెబ్బ తీయ సమకట్టటంతో నెల్లూరు జిల్లాలం బులుకు దేరింది. రక్తపాతంతో అణిగేలాలేదు. వినోబాజీ దృష్టి ఆవైపు మళ్ళింది. తెలంగాణా సంఘటన నిరుగుకప్పిన నిప్పులా ఉన్న ఆయనను బయటకు లాగింది. వెళ్ళాడు. విషయం పరిశీలించాడు. తమకున్న భూదానాన్ని వెల్లడించారు ప్రజలు. దానితో ఆయన మెదడులో భూదాన యుద్యమమనే మెరుపు మెరిసింది. ఆనాటినుండీ యీ యుద్యమం ప్రారంభమైంది.

భూదానంతోపాటు గ్రామదానం ప్రాముఖ్యత నగ్రామంలో వ్యక్తిపెత్తనం చేయటం యికసాగదు. ఆ గ్రామ సంపద అంతా అనుభవించుతూ, సమిష్టి భావంతో వుండేందుకు అందరి హృదయాల్లో ప్రేమ విశ్వవ్యాప్తమయ్యేటట్లు మనం చూస్తాం. కమ్యూనిస్టుపార్టీ అమృతసర్‌లో సమావేశమై దేశానికి అమృతాన్ని ప్రసాదించింది. వారు నేడు తీసుకున్న పంథా ఎంతైనా ఆశాజనకం.

తెలంగాణాలో అదివరకున్న 3600 ల గరిష్ట భూపరిమితి పోయి 5400 లకు ప్రభుత్వంవారు ఆదాయ పరిమితి పెంచారంటే మన యుద్యమ ప్రభావం ప్రజల్లోకి చేరంగా విస్ఫంభించి బాగా వైశ్యం కల్గించలేదనే అనవలసివస్తుంది. కనుక భూదాన, గ్రామదానయుద్యమాన్ని ప్రతి కార్యకర్తా ప్రజల్లో విరివిగా ప్రచారం చేయాలి"అంటూ ముగించారు.

రాత్రికి బహిరంగసభ జరిగింది. సభలో మంత్రి నర్సింగరావుగారు, యం. నాగిరెడ్డి, ఎం. ఎల్. ఏ., ప్రభాకర్ జీ, రామలింగారెడ్డి, సి. వి. చారిగారలు మాట్లాడారు. మంత్రిగారు మాట్లాడుతూ, తెలంగాణాలో ఎంతో రక్తపాతం జరిపిన కమ్యూనిస్టులు సాధించిన స్వల్పఫలితాల కన్నా అహింసా సిద్ధాంతంతో భూదాన యుద్యమం ఎక్కువ

ప్రెసిడెంటు
పౌంటెన్ పెన్లు

కమ్యూనిస్టుపార్టికి రు 100 పెండ్లికానుక

ఆదోని, మే 24

ఆదోని పట్టణ కాపురస్తులు శ్రీ పెబ్బటం చిన్నరుద్రప్పగారి అన్నగారు మూడు శేషప్పకు పులదగట్ల గ్రామ కాపురస్తులు శ్రీ సంజీవప్ప కుమార్తె మంగమ్మకు వివాహం జరిగింది. ఈ వివాహసందర్భంలో శ్రీ చిన్నరుద్రప్పగారు కమ్యూనిస్టుపార్టీకి రు 100 లు కానుకగా ఇచ్చారు.

శ్రీ ఇస్వి పల్లి లక్ష్మయ్యగారు కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్ళ సందర్భంలో రు 116/- లు విరాళం వాగ్దానం చేశారు.

పాతకృష్ణదేవిపేట ప్రజల ఆదర్శం

నర్సీపట్నం, మే 22

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం తాలూకాలోని పాత కృష్ణదేవిపేట గ్రామస్థులు తమ గ్రామంలోని నూతుల మరమ్మతులసందర్భంలో స్వయంగా మట్టిపని, రాతికొట్టడం వగైరాపనులు చేసి తద్వారా వచ్చిన డబ్బు మొత్తం రు 200 లు కమ్యూనిస్టుపార్టీ నిధికి జమకట్టారు.

నర్సీపట్నంలో జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీవై. విజయకుమార్ నాయకత్వాన స్థానిక పార్టీ కార్యకర్తలు దళంగా యింటింటికి తిరిగి రు 100 లు చందాలు వేయించారు. 40 లు వసూలు చేశారు.

కావలి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

కావలి, మే 21

కావలితాలూకా కమ్యూనిస్టు కమిటీ నిన్న ముంగమూరులో శ్రీ కేతిరెడ్డి వెంకట రమణారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమయి ఈక్రింది తీర్మానాలను ఆమోదించింది.

ఈ సంవత్సరం కావలి తాలూకా మెట్ట ప్రాంతమంతటా కొన్ని మాగాణి భూములు ఉన్న గ్రామాలు అనావృష్టి కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్ని గ్రామాల్లో యం. 1కి 30 శేర్లు గూడ పండలేదు. కొన్ని మాగాణి గ్రామాలు గూడ పూర్తిగా దెబ్బతిన్నాయి. ఉదాహరణకు ముసుమూరు గ్రామంలో అసలు పైర్లే పెట్టలేదు. కనుక ప్రభుత్వం వెంటనే తాలూకాలోని మెట్ట ప్రాంతాలను కరువు ప్రాంతంగా ప్రకటించి శిస్తు రెమిషన్ యివ్వాలని, కరువు పనులు ప్రారంభించి పేద సాదలకు పనులు కల్పించాలని కోరుతున్నాము.

1956 వ సంవత్సరంలో కాయి పేటకు పడిన గండిని సకాలంలో పూడ్పించాలని మరో తీర్మానం చేశారు.

స్మారక దినోత్సవం

ఏలూరు, మే 20

ఏలూరు తాలూకా శనివారప్పేటలో నేడు కామ్రేడ్ వీబూది రాఘవయ్యగారి స్మారకదినోత్సవసభ శ్రీ గొట్టాపు అప్పలస్వామిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ గారపాటి సత్యనారాయణగారు (పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు, శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారు (జిల్లా రైతుసంఘం కార్యదర్శి), శ్రీ నేతల పోతరాజుగారు (తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి) ఉపన్యసించారు.

కామ్రేడ్ రాఘవయ్యగారు 1942 లో కమ్యూనిస్టుసభ్యులుగా చేరి శనివారప్పేట గ్రామంలో పార్టీ నిర్మించి పుష్టమైన ప్రజాసేవకుడుగా కీర్తిగాంచినారు. సాహిత్య రంగంలో ఎంతో కృషిచేసి ప్రెస్సు వర్కరు నాటకం వ్రాశారు. ఎన్నో పాటలు, గేయాలువ్రాశారు. ఈయన 1957 ఏప్రిల్ నెల 4 వ తారీఖున గుండె జబ్బువల్ల హఠాత్తుగా మరణించారు. కామ్రేడ్ రాఘవయ్య ఆదర్శమూర్తిగాని ఉద్బోధించారు.

సభలు సమావేశాలు

గుంటూరు తాలూకా తక్కెళ్ళపాడులో 5-6-58 నుండి 9-6-58 వరకు చెడుగుడుపోటీలు జరుగుతాయి.

* * *

గుంటూరుజిల్లా ఆటలు, వైద్యానికి వ్యవసాయపు పోటీలు 1958 జూన్ 5, 6, 7, 8 తేదీలలో, పమిడిపాడులో గ్రామ యువజనసంఘ ఆధ్వర్యాన జరుగుతాయి.

వందలాది ఉపాధ్యాయుల తొలగింపు అక్రమం

శ్రీ మందపాటి నాగిరెడ్డి విమర్శ

నడికూడి, మే 24

ఇటీవల గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు 74 మంది ఉపాధ్యాయులను పనినుండి తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ శాసనసభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డి ఈక్రింది పత్రికాప్రకటన చేశారు.

గుంటూరు జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలలలోని సెకండరీ, హయ్యరు గ్రేడ్ ఉపాధ్యాయులను వందల సంఖ్యలో సర్వీస్‌నుండి తొలగించడం అక్రమం.

6 సంవత్సరాలు సర్వీస్ నుండి 3, 4 ఇంక్రిమెంట్లు పొంది, సర్వీస్ రెగ్యులరైజు చేయబడిన ఉపాధ్యాయులను ఏ కారణంవల్ల ఉద్యోగం నుండి తొలగించినా సహించరానిదే. సరాసరి హాజరును బట్టి తొలగింపు తున్నాం అనే మాటలు విద్యాశాఖవారి అసమర్థత, మేనేజి మెంటువారి నిరంకుశ విధానాలను మాత్రమే తెల్పుతోంది. ఒక్కసారిగా 20 నుండి 40 కి సగటు హాజరుపెంచి, ఆ మేరకు హాజరు చూపమని, ఉపాధ్యాయులపై దాడి చేయుటకు ఇదేంగారడీ కాదు.

ఒకప్రక్క ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 60 వేల నూతన ఉపాధ్యాయులను నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని చూస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాభివృద్ధి పథకానికిది పూర్తి విరుద్ధం. ఉపాధ్యాయుల ప్రాథమిక హక్కులనుహరించి, నిరుద్యోగులుగా సృష్టించే ఈ రిట్రెంచిమెంటు ఉత్తర్వును శ్రీ గుంటూరు జిల్లా బోర్డు స్పెషలాఫీసరుగారు వెంటనే ఉపసంహరించుకోవాలి. తమహక్కులను కాపాడుకొనేందుకు ఉపాధ్యాయులు కోర్టులకెక్కకుండా చూడటం జిల్లాబోర్డువారి కర్తవ్యంగా తెలుపుచున్నాను.

రాష్ట్రంలోని వాళి కార్మికులు ఐక్యంకావాలి

అజాంజాహి మిల్లు కార్మికుల తీర్మానం

వరంగల్లు, మే 18

అజాంజాహి బట్టలమిల్లు కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం నేడిక్కడ సంఘాధ్యక్షుడు శ్రీ జి. రాధాకిషన్ అధ్యక్షతన జరిగింది. బట్టల పరిశ్రమలో పెరుగుతూన్న సంక్షోభం, మిల్లుల మూసివేత, మొదలగు తీవ్ర పరిణామాల దృష్ట్యా, రాష్ట్రంలోని జవుళి పరిశ్రమలోని కార్మిక సంఘాలన్నిటినీ ఒకే గ్రాటివైకి తీసుకొనిరావాలని నిర్ణయించారు.

ఈ సంవత్సరం యూనియను హింద్ మజ్దూరు సంఘము అనుబంధించాలని తీర్మానించారు. తరువాత, శ్రీ మొహమ్మద్ అజ్జల్, యం. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా, శ్రీ టి. నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎం. సాళ్ళపతి సహాయ కార్యదర్శిగా, శ్రీ కె. యస్. ప్రకాశ్ కోశాధిపతిగా 13 మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

పెండ్యాల పంపింగ్ స్కీంమంజూరు చేయాలి

శంకలవలపల్లి, మే 18

ఈ నెల 11,12 న కొప్పూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం కొప్పూరు తాలూకా కలవలపల్లి గ్రామంలో శ్రీ చేకూరి బద్దిరాజు గారి అధ్యక్షతన జరిగింది. తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ మూరళ్ళ నరశింహారావుగారు అమృతసర్ మహాసభ నిర్ణయాలను వివరించారు. అనంతరం, పెండ్యాల పంపింగ్ స్కీమ్‌పై X త 10 సంవత్సరాలుగా ప్రజలు, రైతు సంఘాలు ఎంత ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నందుకు సమావేశం తన నిరసన తెలియజేస్తూ వెంటనే యీ స్కీమును శాంక్షన్ చేయాలని తీర్మానించారు.

ఐ. యల్. టి. డి. కార్మిక సంఘ మహాసభ

త్రోవగుంటలో జరపాలని నిర్ణయం

గుంటూరు, మే 18

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. యల్. నరసింహం అధ్యక్షతన నేడిక్కడ సమావేశమయిన ఐ.యల్. టి. డి కంపెనీ కార్మిక సంఘ ప్రతినిధులు, సంఘ వార్షిక సమావేశం, గుంటూరుజిల్లా త్రోవగుంటలో జూన్ 28 నుండి 30 వరకు జరపాలని నిర్ణయించారు :

ఇంతవరకు వార్షిక మహాసభలు జరపని బ్రాంచీలు వెంటనే సమావేశాలు పూర్తిచేసి, రాష్ట్రమహాసభకు ప్రతినిధులను ఎన్నుకొని, ప్రతినిధుల జాబితాను జూన్ 15 లోగా రాష్ట్ర కార్యాలయానికి పంపాలని అనుబంధ శాఖలకు ఆదేశించారు.

శ్రీ కె. యల్. నరసింహం, సమావేశానికి హాజరయిన శ్రీబాలాజీదాసు పొగాకు కార్మికులను ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి ప్రసంగించారు. సమావేశానికి 48 మంది ప్రతినిధులు వచ్చారు.

కానూరు పొగాకు కంపెనీ కార్మిక సంఘం

కానూరు, మే 20

గోదావరి నేషనల్ పొగాకు కంపెనీ కానూరు బ్రాంచి కార్మికులు ఇటీవల సమావేశమై, శ్రీ అవసర్తి వెంకట్రావుగారి అధ్యక్షతన కార్మిక సంఘం ఏర్పాటు చేశారు. శ్రీ మూరళ్ళ నరసింహారావును కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. సంఘంలో 5 వందలమంది సభ్యులు చేరారు.

వాల్తేరు రైల్వేపనివారి సమావేశం

వాల్తేరు, మే 17

నేడిక్కడ వాల్తేరుజిల్లా యార్డు సిబ్బంది సమావేశం దక్షిణ ప్రాంత రైల్వే కార్మికసంఘ యాజమాన్యాన జరిగింది. యార్డు ఫోర్మన్ వై. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ బి. యస్. మల్లికార్జునరావుసమావేశానికి వచ్చారు. బ్రాంచి కార్యదర్శి జి. ఆర్. రావు రైల్వే సిబ్బంది ఇబ్బందులను గూర్చి పై అధికారులకు తెల్పితే వారినుండి సవ్యమైన జవాబులు రాలేదనీ, ఈ వైఖరివల్ల కార్మికులకు పై అధికారులకు మధ్య సుహృద్భావ సంబంధాలు ఉండడం అసాధ్యమనీ, కాబట్టి పై అధికారులు వెంటనే కార్మికుల ఇబ్బందులను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైల్వే యూనియన్ అప్రెంటిస్‌గా, కొత్తవారిని నియమించకుండా, రైల్వే సిబ్బంది నుండే తగినవారిని ఆ పనికి తీసుకోవాలని, తీర్మానించారు.

పార్టీ సమావేశాలు

మంగళగిరి, మే 24

గుంటూరుతాలూకా తాడికొండ, మోతడక, తుళ్లూరు, చింతపల్లిపాడు, కాజగ్రామాల కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశాలు ఇటీవల జరిగాయి. అమృతసర్ మహాసభ తీర్మానాలను జిల్లాసెక్రటేరియట్ సభ్యులు శ్రీ బెల్లంకొండ వీరయ్యగారు వివరించారు. వాగ్దానాలయిన పార్టీనిధి వసూళ్ళు చేయించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఉంగుటూరులో నాటక ప్రదర్శనం

ఉంగుటూరు, మే 21

ఉంగుటూరులో విశ్వమిత్ర ఎచుయ్యూర్ నాటక కళాసమితివారు "ఓపిడి" అను నాటకం ప్రదర్శించారు. ఈ నాటకం అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం ప్రదర్శింపబడినది.

లేఖలు

పర్చూరులో నీటి ఎద్దడి

మహాశయా,

బాపట్ల తాలూకా పర్చూరు ఫిర్కా ప్రతిసంవత్సరము ఎండా కాలంలో నుంచినీటి ఎద్దడికి లోనవుచున్నది. ఈ సంవత్సరము పరిస్థితులు మరీ అధ్వాన్నంగా తయారైనవి.

ఈ ఫిర్కాలో ప్రజలు 6, 7 మైళ్ళు నడచి నీళ్ళు తెచ్చుకొనవలసి వస్తున్నది. ఇట్టి దుర్భర పరిస్థితులు మరికొన్ని నాళ్ళు సాగిన పక్షంలో ప్రజలు నీటి కొరకు యితర ప్రాంతాలకు వలస పోవలసివచ్చును. కనుక ప్రభుత్వంవారు వెంటనే యీసమస్యా పరిష్కారం కోసరం తాత్కాలికంగానైనా బోర్లద్వారా నీటిని సరఫరా చేయవలయును. నంగిపాడు హైలెవల్ చానల్ డెక్కు ప్రాముఖ్యతనుగురించి రైతుసంఘాల ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావడం జరిగింది. కానీ ప్రభుత్వం లోగడ నందిపాడువరకూ వేసిన కాలువను కూడా తగ్గించి యామర్తి గ్రామం వరకే యీ కాలువను తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం యిప్పటికైనా పై పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని కనీసం పర్చూరువరకైనా యీ కాలువను పొడిగించగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు,
మెట్ల వెంకటసుబ్బారావు,
కార్యదర్శి,
బాపట్లతాలూకా కమ్యూనిస్టు కమిటీ.

నీటి కరువు

మహాశయా,

గుంటూరు తాలూకా పల్లపాడు గ్రామంలో ఇప్పటికి సుమారు అయిదువారాలనుంచీ నీళ్లులేక గ్రామస్థులు నానాయిబ్బందులూ పడుతున్నారు. వాడుకనీళ్ళు, మంచినీళ్ళు కూడా లేవు. పశువులక్కూడా నీరులేదు. మూడుమైళ్ళ దూరంలో చెరుకూరు బెళ్ళి నీళ్ళు మోసుకు తెచ్చుకోవలసి వస్తోంది. ఆ గ్రామానికి లారీలతో అత్యవసరంగా నీరు చేరవేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. అంతేకాదు; పెదనందిపాడు హైలెవల్ చానల్ స్కీమును వెంటనే అమలు జరుపవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,
అడుసుమిల్లి పూర్ణచంద్రరావు,
మంగళగిరి.

నెల్లూరుజిల్లాలో మెట్ట పైర్లకు శిస్తు రెమిషన్

మహాశయా,

కావలి, ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాలలో మెట్టపైర్ల ఫలింపు యీ సంవత్సరం పూర్తిగా లేదనే చెప్పాలి.

ఈసంవత్సరం సగటున యె 1 కి 30 శేర్లు కూడా పండలేదు. ఈ ప్రాంతము పారిశ్రామిక ప్రాంతము కాదు. కావున అన్యవృత్తులు ఏమియు రైతులకు అందుబాటులో లేవు. ప్రస్తుత పరిస్థితిలో డెల్టా ప్రాంతము నకు వలసపోవుట తప్ప (కూలి పనికై) గత్యంతరం లేదు. ఇంతవరకు ప్రభుత్వము కనీసం శిస్తు రెమిషన్ ఇచ్చుటకుగూడ సమ్మతించుటలేదు.

ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయబుద్ధితో యీ ప్రాంతముల మెట్ట సాగు రైతులకు తోడ్పడాలని కోరుతున్నాము.

ఇట్లు,
గొట్టిపాటి నరసప్పనాయుడు,
జిల్లా రైతుసంఘ కార్యవర్గసభ్యుడు.

శాస్తంకోట దుస్సంఘటన

న్యూఢిల్లీ, మే 24

కేరళలో విమోచన దుస్సంఘటన కారణాల విచారణకు కేంద్రం నియమించిన సభ్యుల పేర్లను నేడు వెల్లడించారు.

వీరు నెల రోజులలో తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసి వుంది.

ఈ కమిటీకి బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సి. సా అధ్యక్షులు. పూనా సైనిక వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ జనరల్ స్వరూప్ నారాయణ, వర్తక కాకా శాఖ చీఫ్ సర్వేయరు కెప్టెన్ డి. బి. బోస్ ఈ కమిటీలో సభ్యులుగా వుంటారు.

పంచాయితీ ఎన్నికలు

కనిగిరి, మే 18

కనిగిరి తాలూకా పేరేపుపల్లి, మారెళ్ళ, బొమ్మాలిచెర్లపల్లె, గుడిపాడు గ్రామాలలో పంచాయితీబోర్డు ఎన్నికలు జరిగాయి. క్రిందివారు పంచాయితీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పేరేపుపల్లె: బాగంరెడ్డి నరసింహారెడ్డి, బోరి కోటయ్య, గానుగుంట చెన్నా, అంబ్రాపనయ్య, సుగుమంచి వెంకటస్వామి, ఎనిమూరెడ్డి మాదెకొండారెడ్డి.

మారెళ్ళ: తిలపనేని నాగయ్య, తిలపనేని వెంకటనరసు, పులిచంగయ్య, సత్తెనపల్లి నరసయ్య, యడ్లపల్లి వెంకటసుబ్బయ్య, గుమ్మా రామస్వామి, మారెళ్ళ కీష్టయ్య.

బొమ్మాలిరెడ్డిపల్లె: మూలె వెంకటస్వామి, వెన్నపూస పుల్లారెడ్డి, మిగాడ నారాయణరెడ్డి, బొల్లా వెంకటస్వామి, ఆంబ్రాచినరోశయ్య.

గుడిపాడు: ఇతవలపాటి శివరామయ్య, పెద అచ్చిరెడ్డి, బోయాల్ల చవుడయ్య, పైరబోయిన చినవెంకటసుబ్బయ్య, దాసు బక్కయ్య.

ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు

హైద్రాబాద్, మే 24

ఆంధ్ర సారస్వత పరిషత్తువారి ప్రాథమిక, ప్రవేశిక, విశారద పూర్వోత్తర భాగాల పరీక్షలు జూన్ 28, 29, 30 తేదీలలో జరుగుతాయి. అనుమతి పత్రాలను జూన్ మొదటి వారంలో పరీక్షా వ్యవస్థాపకులకు పంపుతారు అనిపరిషత్తు కార్యదర్శి తెలుపుతున్నారు.

గ్రామోద్యోగుల కష్టనిష్ఠూరాలు

హైద్రాబాద్, మే 24

అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు తాలూకాల గ్రామోద్యోగులు మొన్న 4 వ తేదీన రెవెన్యూమంత్రి కె. వెంకట్రావుగారికి అనగాని భగవంతరావుగారికి వినతిపత్రాలు సమర్పించారు.

పోరంబోకులు, ఖారిజ్ ఖాతా భూములపై తావాన్లు విధించే పనివల్ల తమకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని వారుపేర్కొన్నారు. వృత్తి ఈనాములను తిరిగి యివ్వడంలో జాప్యం జరుగుతున్నదనీ, పోతు సింధీల జీతాలు ఆలస్యం అవుతున్నాయనీ వివరించారు.

పాల్వంచలో అగ్నిప్రమాదం

కొత్తగూడెం, మే 24

పాల్వంచలో మొన్న అగ్నిప్రమాదంవల్ల 19 పూరిఇళ్ళు పూర్తిగా దగ్ధమైపోయాయి. దాదాపు 14 వేల రూపాయల విలువైనఆస్తి నష్టమైంది. స్థానిక రెవెన్యూ అధికారులు తక్షణ సహాయాన్ని ఏర్పాటు చేశారు.

ఆయుర్వేద వైద్యసభ

ఆత్మకూరు, మే 22

నేడు సాయంత్రం నెల్లూరుజిల్లా ఆయుర్వేద వైద్యమండలి తరఫున ప్రతివారి భయంకరకృష్ణమాచార్యుల స్మారక సభ జరిగింది.

ప్రసిద్ధ తత్వవేత్త బాబా భగవాన్ దాస్, 50 వేల ఖరీదుగల సంస్కృత గ్రంథాలను స్థానిక విద్యాసంస్థలకు దానం ఇచ్చాడు.

RONUK
ఎంబ్రాయిడింగ్
సాల్టులు
టిన్, టింక్, కాపర్, కాస్మియం
క్రాస్, నిడిల్
RONUK INDUSTRIES LTD
BOMBAY - 18.

ది ఇండియన్ కంపెనీలచట్టం 1956
ది ఈస్ట్‌కోస్ట్ ట్రాన్స్‌పోర్టు & షిప్పింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
(లిక్విడేషన్‌లో)
అమ్మకపు ప్రకటన
1957 అప్లికేషన్ నెం. 16, 19, 20 మరియు 56, O. P. No. 11, ఆఫ్ 1956 లలో హైకోర్టు ఆఫ్ జుడికేచర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి ఆజ్ఞల ప్రకారం యీక్రింద సంతకము చేసిన వారు "ది ఈస్ట్‌కోస్ట్ ట్రాన్స్‌పోర్టు & షిప్పింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్" (లిక్విడేషన్‌లో) అనే పేరుతో విలువబడుచున్న కంపెనీ దానిఆస్తిఅప్పులతోను, ప్రస్తుతము నడుచుచున్న కంపెనీ గుడ్‌విల్‌తోను ప్రొపరిటీస్ కలిపి, కృష్ణాజిల్లా, మచిలీపట్నంలో సదరు పోర్టుదగ్గరనున్న పైకంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసులో 1958 జూన్ 13, 14 తేదీలలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ వేలము చేయుదురు. ఇతర ఆస్తులతోపాటు 6 పెద్ద గోడౌన్లు, 2 సిమెంటుస్లాట్ ఫారమ్‌లు, 8 ఓపెన్ స్లాట్లు, 28 పడవలు, 1 స్టీమ్‌లాంచి, కలపు, మెషినరీ, స్పేర్ పార్టులు, ఫర్నిచర్, ఇనుప పరికరములు మొదలయినవి కలవు.

కంపెనీఆస్తులను, మరియుకంపెనీకి సంబంధించినడాక్యుమెంట్లను మచిలీపట్నంలోనున్న రిజిస్టర్డ్ ఆఫీసులో, ఆఫీసు పనివేళల వేళలలో చూసుకొనవచ్చును.

అభిలాషగల పాటదార్లు, అమ్మకపు పద్ధతులు, షరతులు విషయమై అవసరమగు వివరములన్నియు, మరియు కంపెనీయొక్క ఆస్తి అప్పుల వివరములు అన్నియూ పైతెల్పిన ఆఫీసునందే తెలుసుకొనవచ్చును.

వి. యస్. అయ్యరు,
వి. వెంకటేశ్వరరావు
అడ్వొకేట్స్ & జాయింటు లిక్విడేటర్స్
3-6-465, హిమాయత్‌నగర్,
హైదరాబాద్, 20-5-58.



ఒక్క వారంరోజుల్లో తిరిగి ఫ్యాక్టరీ పనిప్రారంభించగలదు

జంషెడ్‌పూర్ కంపెనీ యజమానుల ప్రకటనకు కార్మిక నాయకుని సమాధానం

జంషెడ్‌పూర్, మే 24

పనివారంతా తిరిగి పనుల్లోకి వచ్చినప్పటికీ తాతా కంపెనీ ఫ్యాక్టరీల్లో మామూలుపని తిరిగి ప్రారంభం కావడం జూన్ నెల మధ్యలోగాని సాధ్యంకాదని ఆ కంపెనీ ఉపాధ్యక్షుడు నిన్న చేసిన ప్రకటన సత్యదూరమని మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షుడు డాక్టరు యం. మిశ్రా నేడు ఖండించారు.

ఫ్యాక్టరీలోపనిపూర్తిగా మునుపటి స్థాయిలో ప్రారంభం కావడానికి ఒక వారంరోజులు చాలునని డాక్టర్ మిశ్రా స్పష్టం చేశారు.

పనివారినందరినీ తిరిగి పనుల్లోకి రానిస్తే, వారు ఉత్పత్తిని తిరిగిప్రారంభించడమే కాకుండా, ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో ఉత్పత్తి ఆగిపోవడంవల్ల వచ్చిన లోటును కూడా భర్తీ చేయగలరన్నారు.

1942 లో మహాత్మా గాంధీని అరెస్టు చేసినందుకు నిరసనగా అధికారుల అనుమతితో కార్మికులు సమ్మె చేసినప్పుడు పదిహేను రోజులు ఫ్యాక్టరీలు పూర్తిగా ఆగిపోయాయనీ, ఆ తరువాత ఉత్పత్తిని పూర్తిగా మామూలు స్థాయికి తీసుకురావడానికి ఒక్క వారం రోజులకన్నా ఎక్కువ పట్టలేదన్న సంగతిని డాక్టరు మిశ్రా జ్ఞాపకం చేశారు.

కమ పదహారు కోర్కెలను కాంట్రాక్టరీకంగా వాయిదా వేయడానికీ, పనివారి నందరినీ తిరిగి పనుల్లోకి వెళ్ళవలసిందిగా ఆదేశం చేయడానికీ యూనియన్ సిద్ధంగా వుందన్నారు. అయితే ఒక్క పరతు మాత్రం ఉంది. మే 12 వ తేదీని లాంఛనంగా జరిగిన సమ్మె సందర్భంలో 48 నుంది పనివారిపై అధికారులు జారీచేసిన తాత్కాలిక తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలన్నారు.

కంపెనీని ధ్వంసం చేసేందుకే ఇటీవల వైశాయింపు సమ్మె జరిగిందన్న ఆరోపణలను డాక్టరు మిశ్రా తీవ్రంగా ఖండించారు.

జంషెడ్‌పూర్‌లో నేడు మామూలు పరిస్థితులు నెలకొన్నాయి. బస్సులు తిరిగి వీధుల్లోకి వచ్చాయి.

కెనడాకు రష్యా విజ్ఞప్తి

పశ్చిమ జర్మనీ సేనలకు అణ్వస్త్రాలు చేరకూరకుండా నిరోధించాలని

అటావా, మే 24

పశ్చిమ జర్మనీ సేనలకు అణ్వస్త్రాలను సమకూర్చకుండా నివారించడంలో తనతో కలిసి రావలసిందిగా సోవియట్ కెనడాప్రభుత్వానికి నేరుగా ఒక విజ్ఞప్తిచేసింది. పశ్చిమ జర్మనీ సేనలకు అణ్వస్త్రాలను సమకూర్చడం అంటే ప్రపంచశాంతికి ముప్పుతెచ్చిపెట్టడమే అని సోవియటు ప్రభుత్వం తనవిజ్ఞప్తిలో హెచ్చరించింది. ఈ విజ్ఞప్తిని పాండు పరస్తూ సుప్రీం సోవియట్ అధ్యక్షుడు, కెనడా శాసనసభల అధ్యక్షులకు లేఖ రాశారు. అటావాలోని సోవియట్ రాయబారి డిమిత్రి చువాహిన్ ఈ లేఖను నేడు ప్రచురించారు.

"శాంతికి ముప్పుతెచ్చిపెట్టగల సాధనంగా పశ్చిమజర్మనీని పశ్చిమ రాజ్యాలవారు రూపొందిస్తున్నారు. కెనడాకు బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీలతో సన్నిహిత సంబంధాలున్నాయి. కనుక కెనడా, పశ్చిమ జర్మనీ సేనలకు అణ్వస్త్రాలు చేరకూరకుండా నివారించడంలో ప్రముఖ పాత్రను నిర్వహించగలదని విశ్వసిస్తున్నాము" అని ఈ విజ్ఞప్తిలో వివరించారు.

తాతా కంపెనీ కార్మికులపై కేసులు, బర్తరఫు నోటీసులు

జంషెడ్‌పూర్, మే 24

తాతా కంపెనీలో వైశాయింపు సమ్మె చేసిన కార్మికుల్లో కొందరిపై కేసులు పెడుతున్నారు. మరి కొందరిపై తాత్కాలిక బర్తరఫు నోటీసులు జారీ చేశారు.

నాగా ప్రజా సదస్సు తీర్మానాలు

సమస్యా పరిష్కారానికి సమన్వయ కమిటీ ఏర్పాటు

జోర్‌హాట్, మే 24

నాగా సమస్యపై సరైన పరిష్కారాన్ని కనుగొనేందుకు నిన్న నాగా కొండలలోని ఉంగ్మాపద్ద జరిగిన నాగా ప్రజాసదస్సులో 8 మంది సభ్యులతో కూడిన ఒక సమన్వయ కమిటీ ఏర్పరచబడినట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. ఈ సమన్వయ కమిటీ, నివేదికను సెలక్టు కమిటీకి సమర్పిస్తుంది. ఈ నివేదిక ప్రాతిపదికగా మరో సమావేశం జరుగవచ్చు.

నాగాప్రజా సదస్సు అధ్యక్షుడు డాక్టర్ ఇంకాన్లోబా సమన్వయ కమిటీ అధ్యక్షులుగా వుంటారు.

అజ్ఞాతవాసం గడుపుతున్న కొంతమంది నాగులు కూడా ఈ సదస్సులో పాల్గొన్నారని సదస్సుకు హాజరైన కోహిమా ప్రతినిధులు తెలిపారు.

నాగా ప్రజాసదస్సు నాలుగు ప్రధాన తీర్మానాలను ఆమోదించింది. ఈ సదస్సుకు మొత్తం 250 మంది ప్రతినిధులు హాజరైనారు. మే 21 న ఈ సదస్సు ప్రారంభమై నేటితో ముగిసింది.

ఆల్జీరియాలో ఖైదీల విడుదల

పశ్చాత్తాపం ప్రకటించిన "జాతీయ వాదులకు" విముక్తి

ఆల్జీర్స్, మే 24

ఆల్జీరియా సైనిక శిబిరాలలో నిర్బంధించబడిన జాతీయ వాదులలో పశ్చాత్తాపం వెలిబుచ్చిన వారందరినీ విడుదలచేయాలని నిశ్చయించినట్లు ఫ్రెంచి సర్వసేనాని జనరల్ రావుల్ సలాన్ నేడు ప్రకటించారు.

ఈ నిర్ణయం మేరకు ఆల్జీరియాలోని సైనిక శిబిరాలలో నిర్బంధితులుగావున్న 1447 మంది రేపు విడుదల చేయబడతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విడుదల కార్యక్రమాన్ని ఆల్జీరియా అంతటా అమలుజరపాలని జనరల్ సలాన్ తన క్రింది సైనికాధికారులకు ఆదేశాలు పంపించాడు.

ఉత్తర ప్రదేశ్‌లోని ఆయుర్వేద విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి సంపూర్ణానంద్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పడ్డది.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజా సహకారం

ప్రాజెక్టు కార్మిక సంఘ సూచన

విజయవాడ, మే 21

నాగార్జున ప్రాజెక్టు నిర్మాణంలో అన్నివర్గాలవారి సహకారం లక్ష్యమై పని సక్రమంగా కొనసాగడానికి వీలుగా అధికారులు, కార్మిక ప్రతినిధులు, శాసనసభ్యులు, కంట్రాక్టర్లు మొదలగువారితో కూడిన ఒక ప్రాజెక్టు కమిటీని ప్రభుత్వం ఏర్పరచాలని నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉద్యోగ కార్మిక సంఘం సూచించింది. సంఘ కార్యదర్శి ప్రాజెక్టు కంట్రోలు బోర్డుకు నేడు సమర్పించిన నివేదికలో పై సూచన చేస్తూ, ప్రస్తుత ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమంలో జరుగుతున్న ఆవినీతి, దుర్వ్యయం అరికట్టడానికి ఇలాంటి కమిటీ అవసరమని అన్నారు.

నివేదికలో ఇంకా ఇలా తెలియజేశారు:

"ఈ ప్రాజెక్టును నిర్ణీత కాలానికి ముందే పూర్తి చేయడానికి తోడ్పడ్డం ఆంధ్రులందరి జాతీయ కర్తవ్యమని మా భావన. ప్రభుత్వం,అంతటికీ తమ అధికార బృందం పైనే ఆధారపడుతూ ఉంది. అధికారులూ, కంట్రాక్టర్లు మాత్రమే ఈ పని నిర్వహణలో ప్రధాన బాధ్యత వహిస్తున్నారు. వీరు స్వలాభాలకై తెరవెనుక ఎంతో భాగవతం నడిపిస్తున్నారు. ఫలితంగా, ఎంతో డబ్బు వృథా కావడం, లేక అవినీతిపరులు తమ జేబులు నింపుకోవడం జరుగుతూంది.

ప్రాజెక్టు నిర్వహణలో, కార్మికులను కూడ భాగస్వాములుగా పరిగణిస్తే, అప్పుడప్పుడు వీరికి అధికారులు, కంట్రాక్టర్లకు మధ్య తలెత్తుతున్న తగాదాలు సులభంగా పరిష్కారం కాగలవు.

ఈ దృష్టిలో మేముచేసే సూచన ఇది. స్థానిక పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ప్రాజెక్టులో పని చేస్తున్న ఇంజనీయర్లు (చీఫ్ ఇంజనీయరు, సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్లు) రిజిస్టరైన కార్మిక సంఘాల ప్రతినిధులూ, కంట్రాక్టర్లు పీరందరితో కలిసి ఒక కమిటీ ఏర్పరచాలి. ఈ కమిటీ తగాదాలు పరిష్కరించడంలోకాని, ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిని సాగడానికిగాని ప్రధాన భూమిక నిర్వహించగలదు.

పండ్ల తోటల అభివృద్ధిపై దేశ్‌ముఖ్ ప్రసంగం

పూనా, మే 24

పండ్లతోటల్ని గూర్చిన పరిశోధనను మరింత విస్తృతంగా సాగించేందుకు దేశం మొత్తంమీద ఉప పరిశోధనా కేంద్రాలతోపాటు, 5 ప్రాంతీయ పరిశోధనా కేంద్రాలు కూడా నెలకొల్పబడుతున్నాయని నేడిక్కడ పండ్ల ప్రదర్శన సార్థక వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడుతూ కేంద్ర సహకార మంత్రి శ్రీ పంజాబురావ్ దేశముఖ్ అన్నారు.

ఇందు నిమిత్తమై 30 లక్షలరూపాయల్ని కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని ఆయన చెప్పారు.

పండ్లతోటల అభివృద్ధిపరిచేందుకు ద్వితీయ ప్రణాళికలో 5 కోట్లరూపాయల్ని మంజూరు చేశామనికూడా శ్రీ దేశముఖ్ తెలిపారు. ఈపథకం క్రింద, కొత్తగా పండ్లతోటల్ని పెంచేవారికి ఎకరానికి 800 రూపాయలు, పాతతోటల్ని బాగు పర్చుకొనేందుకుగాను కొద్దికాలం పాటు అప్పుగా ఎకరానికి 15 రూపాయల చొప్పున అప్పులు లభిస్తాయి.

ప్రస్తుత సారవంతమైన జనాభాతో పోల్చుకుంటే పండ్ల తోటలక్రింద నున్న భూమి చాలా తక్కువని, యిప్పుడు దేశం ముప్ఫైకోటి 28 లక్షలఎకరాల్లోపండ్లుపండిస్తున్నారని, దేశముఖ్ అన్నారు. ఆరోగ్య సూత్రాల ప్రకారం దేశంలో ప్రతి ఒక్కడికి రోజుకి రెండు నారింజల పండ్ల కావాల్సి వుండగా ప్రస్తుతం దాదాపు 1½ నారింజ పండ్లుమాత్రమే లభ్యమవుతున్నాయని ఆయన తెలిపారు.

రాజకోట జిల్లా ప్రమాదం వివరణ పూర్తి అయింది. ప్రమాదంలో మృతుల సంఖ్య 80 నుండి 81 కి పెరిగింది.

విద్యాశాఖ డైరెక్టరు అనుచిత ఆదేశాలు

హైస్కూలు విద్యార్థులకు అన్యాయం

కడపజిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అత్యవసర సమావేశ విశేషాలు

కడప, మే 23

కడపజిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘ అత్యవసర సమావేశం మే 20 వ తేదీన ఇక్కడ జరిగింది. విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేసే విషయంలో పాటించదగు సూత్రాలను వివరిస్తూ విద్యాశాఖ డైరెక్టరు పంపిన ఆదేశాన్ని ఈసమావేశంలో చర్చించారు.

విద్యాశాఖ డైరెక్టరు జారీ చేసిన ఆదేశాలను పాటిస్తే, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, విద్యా సంస్థలకుకూడా హాని కల్గుతుందని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులంతా అభిప్రాయపడ్డారు.

త్రైమాసిక, అర్థసంవత్సర పరీక్షల ఫలితాలను, సాంవత్సరిక పరీక్షా ఫలితాలను దృష్టిలో వుంచుకొని విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేయటం ఇప్పటి వరకు పరిపాటిగా వస్తోంది. ఇప్పుడు ఈ సంప్రదాయాన్ని విడనాడాలని విద్యాశాఖ డైరెక్టరు ఆదేశించారు. కేవలం సాంవత్సరిక పరీక్షలలో వచ్చిన మార్కులనే ఆధారం చేసుకొని, విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేయాలని ఆయన ఆదేశించటం చాలా అన్యాయమని ప్రధానోపాధ్యాయులు భావించారు.

క్లాసు పరీక్షలలోను, త్రైమాసిక, అర్థసంవత్సర, సాంవత్సరిక పరీక్షలలోను వచ్చిన మార్కులన్నింటినీ ఆధారంచేసుకొని, విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేసే పద్ధతి చాలా మంచిదనీ, ఆ పద్ధతిని ఇకముందుకూడా కొనసాగించాలని ప్రధానోపాధ్యాయులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. విద్యాశాఖ డైరెక్టరు తన ఆదేశాన్ని ఉపసంహరించుకోవాలని కూడా కోరుతూ వారు తీర్మానించారు.

తెలుగు ప్రశ్నాపత్రాల మార్కులను రెండువందలుగా లెక్కించమంటూ విద్యాశాఖ డైరెక్టరు జారీ చేసిన సూత్రంకూడా హానికరమైనదేననీ, దానిని 100 మార్కులకు తగ్గించాలని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు భావించారు. హిందీ పరీక్షలో తక్కువమార్కులు వచ్చిన విద్యార్థులను ప్రమోట్ చేయటం ఉచితమనివారు అభిప్రాయపడ్డారు.

ఆఖరి క్షణంలో విద్యాశాఖ డైరెక్టరు జారీచేసిన ఈ ఆదేశాలవల్ల హైస్కూలు విద్యార్థుల పరీక్షా ఫలితాల ప్రకటన రాష్ట్రమంతటా తాత్కాలికంగా నిలుపుచేయబడినట్లు తెలుస్తోంది.

మంత్రివర్గ సంక్షోభంపై ఒరిస్సా గవర్నర్ అభిప్రాయం

పూరీ, మే 24

రాజ్యాంగ విషయాలపై అమెరికాలో సాంప్రదాయాలనేవి లేవని, వాటిని యథాతథంగా యిక్కడ అనువర్తింప చేయాల్సిన అవసరం లేదని, భారతదేశ రాజ్యాంగం మీదనే భారతదేశ సాంప్రదాయాలు ఆధారపడి వుండాలని ఒరిస్సా మంత్రివర్గ సమస్యపై మాట్లాడుతూ ఒరిస్సా గవర్నర్ శ్రీ సుక్తాంకర్ నేడొక పత్రికాగోష్ఠిలో అన్నారు.

గవర్నర్ ఇంకా యిలా అన్నారు: ఉదాహరణకు అమెరికా దేశాన్ని తీసుకోండి. అక్కడ ఒకే ఒక ప్రభుత్వం అధికారంలోవుంది. మరి భారతదేశంలోనో - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని రెండురకాలుగా వున్నాయి. అమెరికాలో రాష్ట్రపతి పాలన అనిగాని, శాసన సభను రద్దుచేయడంలాంటి సమస్యలు లేవు.

"సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచడమే యింతకాలంగా నా వుద్దేశంగా వుంది. భారత రాజ్యాంగంలోని 356 నిబంధన ప్రకారం రాష్ట్రంలో ఏదన్నా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే అందుకు సంబంధించిన నివేదిక సమర్పించడమే గవర్నర్ల బాధ్యత.

తన ఢిల్లీ యాత్రను గూర్చి పత్రికల్లోపడ్డ వార్తల్ని ప్రస్తావించి, రాష్ట్రపతి, నెహ్రూ, పంత్‌లకు విషయాన్ని విశదపర్చి, ఆ పిమ్మట ఒరిస్సా పరిస్థితిపై తన అభిప్రాయాల్ని తెలియజేయడానికే తాను ఢిల్లీ వెళ్లానని సుక్తాంకర్ అన్నారు.

మహామాన్యత మంత్రివర్గానికి శాసన సభలో మెజారిటీవున్నా రాజీనామా చేయకుండానికి దారితీసిన పరిస్థితులేమిటో తెల్సుకుదామని ఢిల్లీ వెళ్ళానన్నారు. ఇందుకు భిన్నంగా పత్రికల్లో వచ్చిన వార్తలకు తాను ఆశ్చర్యపడ్డానన్నారు.

ప్రతిపక్షానికి అవకాశం

తనకు మెజారిటీ వున్నట్టు నిరూపించుకోవాల్సిందిగా ప్రతిపక్షాల వారికి చాల రోజులు అవకాశం యిచ్చాను. సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పర్చడమే నేనింతకాలంగా కోరుకుంటూవున్నది. ఏ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిందనేది నాకే మీ పట్టదన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినవారికి సలహాయిచ్చి సహాయపడడం గవర్నర్‌గా తన బాధ్యత అని ఆయన అన్నారు.

ఒరిస్సా మంత్రివర్గ సంక్షోభం విషయమై సామాన్య ప్రజలు, పత్రికలు, లాయర్లు రాజ్యాంగ విషయాలపై కనబర్చిన ఆసక్తికి తానెంతో ఆనందించానని ఆయన అన్నారు. దీన్నిబట్టి ప్రజాస్వామ్యం నాలుగు పాదాలా నడుస్తున్నట్లు రుజువైందని అన్నారు. దీన్నిబట్టి ప్రజాస్వామ్యం నాలుగు పాదాలా నడుస్తున్నట్లు రుజువైందని అన్నారు.

రాజీనామా సమస్య

మహామాన్య మంత్రివర్గ రాజీనామాను వెంటనే అంగీకరించక, ప్రత్యామ్నాయ మంత్రివర్గ స్థాపనకు ప్రతిపక్ష నాయకుడ్ని ఎందుకు పిలిచారు అని అడుగగా శ్రీ సుక్తాంకర్ యిలా సమాధానమిచ్చారు: శ్రీ మహామాన్య రాజీనామా యిచ్చేముందు శాసనసభలో తనకు మెజారిటీ వుందనే చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో, రాజీనామాను అంగీకరించి, ప్రత్యామ్నాయ మంత్రివర్గ స్థాపనకు ప్రతిపక్ష నాయకుడ్ని పిల్చివున్నట్లయితే, కాంగ్రెస్ పార్టీ రాజీనామా యిచ్చినా శాసన సభలో మెజారిటీ వుండడంవల్ల ప్రతిష్టంభన ఏర్పడి వుండేది.

ప్రతిపక్ష నాయకుని గణతంత్ర పరిషత్, ప్రజా సోషలిస్టు పార్టీ, స్వతంత్ర సభ్యులు గట్టిగా బలపరుస్తున్నారని సుక్తాంకర్ అంగీకరించారు. అయితే కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకు, ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనను బలపరుస్తామని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ప్రాణనాథ్ పట్నాయక్ చెప్పినా, కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ తీర్మానంలోని విషయాల్లో అస్పష్టత గోచరిస్తోందని ఆయన అన్నారు.

అమృతసర్ సభలో ప్రసంగిస్తూ భారత రక్షణమంత్రి కృష్ణమీనన్ చేర్పాటుధోరణులనువదలి, సమైక్యతాభావం పెంపొందించుకోవాలని ఉద్బోధించారు.

చరిత్రలోనే పెద్ద మోసం

శ్రీ సింగ్‌దేవ్ విమర్శ

భువనేశ్వర్, మే 24

డాక్టర్ మహామాన్య రాజీనామా విరమణ ప్రజలకు, రాజ్యాంగానికి తలపెట్టిన పెద్ద మోసంగా చరిత్రలో మిగిలిపోతుంది అని ఒరిస్సాలో అంతమొందిన రాజకీయ ప్రతిష్టంభన విషయమై వ్యాఖ్యానిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ అన్నారు.

ఈ రాష్ట్రంలో ఏదైనా సంభవించవచ్చు. ఒరిస్సా రాష్ట్రంలో మళ్ళీ కంపుకొడ్తుందనేది వాస్తవం అనికూడా ఆయన అన్నారు.

ప్ర. సో. పార్టీ నాయకుని విమర్శ

కటక్, మే 24

మహామాన్య మంత్రివర్గ రాజీనామా ఉపసంహరణపై వ్యాఖ్యానిస్తూశాసనసభలో ప్ర.సో. పార్టీఉపనాయకుడు నిసామణికుంతియా, ప్రతిపక్షాలవారు ఇంతవరకూ అనుమానిస్తున్నట్లే జరిగిందన్నారు.

"కాంగ్రెసు అగ్రనాయకత్వం గవర్నరు కలిసి చేసిన కుట్రగానే దీనిని ఎంచాలి. గవర్నర్ ప్రవర్తన భారత రాజ్యాంగ చరిత్రకే కళంకం తెచ్చిపెట్టేదిగా ఉన్నది" అని అన్నారు.

దక్షిణ మండలి సమావేశం

తిరువనంతపురం, మే 25

జూన్ 1 వ తేదీన ఊటకమండలంలో జరిగే దక్షిణమండలి సమావేశానికి, కేరళముఖ్యమంత్రి నంబూద్రిపాడ్, ఆర్థికమంత్రి అచ్యుతమీనన్ న్యాయశాఖామంత్రి కృష్ణయ్యర్ గారలు హాజరౌతారు.

ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి పండిత పంత్ అధ్యక్షత వహిస్తారు.

పెండ్లి పిలుపు

శ్రీ లొక్కా కృష్ణమూర్తిగారికుమార్తె చి॥ సౌ॥ మంగాపరమునకును, నాకును 28-5-58 బుధవారం మ॥ గం 2 లకు భీమవరం 19 వ వార్డులో శ్రీ జక్కంశెట్టి వెంకట్రాపుగారిఅధ్యక్షతను సంస్కారణ వివాహం జరుగును. మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు ఈకార్యక్రమంలో పాల్గొన గోరుచున్నాను.

ఇట్లు,
బి. వెంకటేశ్వరరావు,
భీమవరం.

చైనాపై బ్రిటిష్ విమానాల దురాగతం

చైనా ప్రభుత్వ ఖండన

పెకింగ్, మే 24

ఇటీవల జరిగిన ఆగ్నేయాసియా సైనిక విన్యాసాల సందర్భంలో బ్రిటిష్ యుద్ధ విమానాలు చైనా సరిహద్దులనుఅతిక్రమించాయని చైనా ప్రభుత్వం నేడు బ్రిటిష్ ప్రభుత్వానికి నిరసన పత్రం అందజేసింది. పెకింగ్‌లోని బ్రిటిష్ దౌత్యప్రతినిధికి నోటీ పత్రాన్ని అందజేశారు.

ఆగ్నేయాసియా కూటమి నౌకా విమాన విన్యాసాలు 13 వ తేదీన దక్షిణ చైనా సముద్రంలోజరిగాయి. ఆ సందర్భంలో "బుల్‌వర్క్" అనే బ్రిటిష్ యుద్ధ విమాన వాహక నౌక మొన్న గురువారం నాడు హాంకాంగ్ వచ్చింది. దానికి చెందిన యుద్ధ విమానాలు కొన్ని హాంకాంగ్ ప్రదేశంపై విన్యాసాలు చేశాయి. ఆ సందర్భంలోనే ఆ విమానాలలో కొన్ని, హాంకాంగ్‌కి 20 మైళ్ళ దూరంలో ఉన్నఒక చైనా సరిహద్దు గ్రామం వద్ద సరిహద్దును అతిక్రమించాయని హాంకాంగ్‌లో నిన్న ఒక అధికార ప్రకటన జరిగింది.

బ్రిటిష్ ప్రభుత్వ పశ్చాత్తాపం

లండన్, మే 24

బ్రిటిష్ యుద్ధ విమానాలు చైనా సరిహద్దును అతిక్రమించడం పొరపాటువల్ల జరిగిందని చైనా వివేకాంగళాళుకు వివరించి, అందుకు బ్రిటిష్ ప్రభుత్వపు పశ్చాత్తాపాన్ని తెలుపవలసిందిగా పెకింగ్‌లోని తన దౌత్య ప్రతినిధిని బ్రిటిష్ ప్రభుత్వం నేడు ఆదేశించింది.

తూర్పు యూరప్ కమ్యూనిస్టు దేశాల ఒడంబడిక:

మాస్కోలో సంతకాలు

మాస్కో, మే 24

తూర్పు యూరప్‌లో వార్సా సంధికి సంబంధించిన ఎనిమిది కమ్యూనిస్టు దేశాలమధ్య నేడొక ఒడంబడిక జరిగింది. ఈ ఒడంబడిక పత్రాలపై క్రెమ్లిన్ భవనంలో సోవియట్, అల్బేనియా, జెకోస్లావేకియా, బల్గేరియా, రుమేనియా, పోలెండు, తూర్పుజర్మనీ ప్రధానులు సంతకాలు చేశారు. హంగరీ ప్రధాని డాక్టర్ ఫెరెంక్ మ్యూనిక్ ఇక్కడలేకపోవడం వల్ల ఆయన తరఫున కమ్యూనిస్టు పార్టీ నాయకుడు జానోస్ కాదర్ సంతకం చేశారు.

ఆర్థిక, సమిష్టి రక్షణ సమస్యలపై వీరు కొన్నిరోజులుగా మాస్కోలో సమావేశమవుతూ ఉన్నారు. యూరప్ దేశాల్లో అమెరికా రాకెట్ స్థావరాల నిర్మాణానికి పశ్చిమ రాజ్యాల పథకాలను గురించీ, పశ్చిమ జర్మనీ సైన్యానికి అణ్వస్త్రాలను సమకూర్చేందుకు జరిగిన నిర్ణయంగురించీ, తదంతరం తానుగా సోవియట్ అణ్వస్త్ర పరీక్షలను మానుకున్నప్పటికి బ్రిటిష్ అమెరికాలు ఆ పరీక్షలను ఇంకా కొనసాగించడంగురించీ, వీరు చర్చలు జరిపారని తెలుస్తుంది.

ఈ చర్చల పర్యవసానమే నేటి ఒడంబడిక. ఈ ఒడంబడికకు వివరాలను తెలియజేస్తూ మాస్కోలో నేటి రాత్రే ఒకఅధికార ప్రకటన వెలువడగలదని అనుకుంటున్నారు.

లెబనాన్ విప్లవకారులకు చామోన్ బెదిరింపు

బీరూట్, మే 24

లెబనాన్‌లో తనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, తిరుగుబాటు చర్యలు సాగిస్తున్నవారందరినీ, ఆ తిరుగుబాటును మానుకోవలసిందనీ, లేకపోతే దైన్యం దబ్బతీస్తుందనీ లెబనాన్ అధ్యక్షులు బెదిరించారు. తుది హెచ్చరిక ఇవ్వవలసిందిగా లెబనాన్ సర్వసేనాని జనరల్ ఫౌద్ చెహాబ్‌కి అధ్యక్షులు అన్ని అధికారాలు దఖలు పరచారట.

రాజస్థాన్‌పై మిడతల దండు

జైపూర్, మే 24

పశ్చిమ పాకిస్థాన్ నుంచి ఒక మిడతల దండు వచ్చే ప్రమాదం వున్నదని రాజస్థాన్ ప్రభుత్వం జిల్లా అధికారులకు హెచ్చరిక పంపింది.

దక్షిణ ఇరాన్, సౌదీ అరేబియాల నుంచి ఒక పెద్ద మిడతల దండు పశ్చిమ పాకిస్థాన్‌లో ప్రవేశించిందనీ, అది రాజస్థాన్ వైపు పయనిస్తున్నదనీ నిన్న బాడ్మేర్ నుంచి వార్త వచ్చింది.



1938 ధీరాత్ పెద్ద చెడుపుట్టుకు తన బాబుమరి తనకు ప్రియమైన ప్రత్యేక హెర్క్యులిస్ వాకురోపాలని పట్టుపట్టుకతగలదని అనుకోవనేలేదు.

నేడు అప్పుడు ఆయన అల్లుకు నమ్మకమైన తన పాత హెర్క్యులిస్ తీసికొని వెళ్లుతున్నాడు. ఆ హెర్క్యులిస్‌పై అందరూ వాడుకుంటారు.

హెర్క్యులిస్ నిజానికి సైకిల్‌కంటే ఎక్కువైనది; అది జీవిత భాగస్వామి

హెర్క్యులిస్ యజమానిని అడగండి. అది జీవితాంతం వుంటుందని ఆయన చెబుతాడు. దాదాపు 50 సంవత్సరాలుగా వేలురకం సైకిళ్ల ఉత్పత్తిలో అనుభవం గడించినవారి సహాయంతో సునిశితమైన ఈ హెర్క్యులిస్ సైకిల్ ఇప్పుడు టి. ఐ. సైకిల్స్‌వారి అత్యాధునాతనమైన ఫ్యాక్టరీలో తయారు చేయబడుతున్నది. దాని అందం, మెత్తదనం, అతి తేలికగానే దానిని త్రొక్కడానికి విలువడం మీరు తప్పక మెచ్చుకుంటారు. మీరు కొనగలిగినవాటిలో హెర్క్యులిస్ బహుమేలైనది. అయినా దాని ధర వరనమైనదే.

మీ సైకిల్ మీకు చెట్టుబడి - **హెర్క్యులిస్** మీరు ఖర్చు చేసే డబ్బుకు పూర్తివిలువనిచ్చే -

ఇండియాలో తయారీదారులు: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు.

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (అధ్యక్షులు); కాట్రగడ్డ రాజగోపాలరావు, పేర్నమిట్టపల్లి రామచంద్రమూర్తి — ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్: విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-2.